కర్నూలు | నంద్యాల
వార్త
16 డిసెంబరు 2022 శుక్రవారం పేజీలు 4

# ఈనెల 26 లోపల ఓటర్ల జాబితా దరఖాస్తులు పూర్తిచేయాలి

**- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి**



**నంద్యాల, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను ఈనెల 26వ తేదిలోగ పూర్తిచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడ నుంచి విడియోకాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తులు స్వీకరించిన క్లైమ్స్, అభ్యంతరాలను పూర్తిచేయాలని సూచించారు. ఫోటో మిస్‌మ్యాచింగ్, చిరునామాలో మార్పులు, బూత్‌స్థాయి అధికారులు తనిఖీచేయాలన్నారు. విద్యాసంస్థల్లో యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కొత్తగా ఓటు నమోదుకోసం ఫారం-6 ఓటు తొలగింపుకు ఫారం-7, మార్పుల కొరకు ఫారం-8 దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్ల జాబితా సిద్ధం చేయాలన్నారు. జాబితాలో ఎక్కువగా డూప్లికేట్, అర్హతలేని ఓటర్లను తొలగించాలన్నారు. జనాభా మరియు ఓటర్ల నిష్పత్తిలో తేడాలు ఉండకూడదన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు వారి డిగ్రీ పూర్తి అయిన 2019లోపు పట్టభద్రులైన వారు మాత్రమే ఓటుకు అర్హత కలిగిన వారుగా పేర్కొన్నారు. జిల్లాల వారిగా ఓటర్ల జాబితా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణకు స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఓటర్ల జాబితాలో నమోదుచేయాలని డిఆర్వో పుల్లయ్యను ఆదేశించారు. సమావేశంలో జేసి టి నిశాంతి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నాపరాతి పరిశ్రమ కుదేలవుతున్నా ప్రభుత్వానికి పట్టదా ..?

- స్థానిక ప్రజాప్రతినిధులకు, మంత్రులకు బాధ్యతలేదా ..
- నాపరాతి కార్మికుల కోసం ఎంతవరకైనా వెళతా ..
- సమస్యలు పరిష్కరించకపోతే న్యాయ పోరాటం- మాజీ ఎమ్మెల్యే బీసీ
- బీసీ పోరాటానికి అండగా వుంటామన్న మాజీ మంత్రి ఫరూక్
- టిడిపి అధికారం చేపట్టగానే నాపరాయిపై నిభంధనలు సడలిస్తాం

2లో





**కొలిమిగుండ్ల, డిసెంబరు 15, ప్రభాతవార్త :** వేలాది మంది గని కార్మికులు, యజమానులకు జీవనాధారమైన నాపరాయి కుటీర పరిశ్రమ కుదేలవుతూ, కార్మికుల బతుకులు చిద్రమవుతున్నా ప్రభుత్వానికి పట్టదా అంటూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి ప్రశ్నించారు. గురువారం కొలిమిగుండ్ల మండలంలోని బందార్లపల్లె రాయల్టీ చెక్‌పోస్టు వద్ద నాపరాయి పరిశ్రమల సమస్యలను పరిష్కరించాలంటూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి పెద్ద దీక్ష చేపట్టారు. అంతకు ముందు బీసీ వేలాది మంది గని కార్మికులు, గనుల యజమానుతో కలిసి అంకిరెడ్డిపల్లె నుండి చెక్‌పోస్టు వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ దీక్షకు మండలంలోని వివిధ గ్రామాల నుండి గని కార్మికులు, యజమానులు, గని యజమానుల అషోషి యోషన్ సభ్యులు, రాయలసీమ మైనర్ మినరల్ అషోషియోషన్ సభ్యులు, పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి బీసీ జనార్ధనరెడ్డికి సంఘుభావం ప్రకటించారు. మరోవైపు టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, డోన్ టిడిపి ఇంచార్జి ధర్మారం సుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, మాజీ జడ్పీచైర్మేన్ మల్లెల రాజశేఖర్, టిడిపి యువనేత కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి జిల్లాలోని డోన్, బనగానపల్లె, పలుకూరు, బేతంచర్ల తదితర ప్రాంతాలకు చెందిన మైనింగ్ యజమానులు బందార్లపల్లెకు చేరుకొని మాజీ ఎమ్మెల్యే బీసీ కి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధన రెడ్డి మాట్లాడుతూ చిన్న పరిశ్రమ అయిన నాపరాయి పరిశ్రమపై, ప్రభుత్వం పెద్ద పరిశ్రమలకు విధించే షరతులు విధించి జీవోలు జారీ చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే, జడ్పీచైర్మేన్, ఆర్థికమంత్రి బుగ్గన ఎం చేస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, గని యజమానులకు, కార్మికులకు అనేక హామీలు ఇచ్చి, రాయల్టీ చెక్‌పోస్టును సైతం ఎత్తి వేస్తామని నమ్మబలికి, ఓట్లు దండుకొని అధికారం చేపట్టి, ఇప్పుడు తనకేమీ సంభధం లేదు అన్నట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. రాయల్టీ పెంపు, డెడ్‌రెంట్ పెంపు, లక్షల రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని జీఓలు, ఎంఎంపి, ఈసీ, సిఎఫ్ఓ, సిఎఫ్ఇ ఇలా అనేక రకాల పన్నులు ఇష్టాను సారంగా పెంచి, నిభంధనలు పెట్టి నాపరాయి పరిశ్రమను దుర్భర స్థితిలోకి నెట్టి వేయడం విచారకరమని బీసీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా కనీసం ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి విషయం చెప్పే దమ్ము కూడా ఈ నాయకులకు లేకపోవడం బాధాకరమన్నారు. తాను అధికారంలో వుండగా ప్రభుత్వం రాయల్టీ పెంచితే, సిఎం చంద్రబాబు వద్ద వత్తిడి తీసుకవచ్చి మరీ రాయల్టీని తగ్గించానని, ప్రస్తుత నాయకులు, మీరు తెచ్చిన

# చెత్తపనులు చేసేందుకు వెళ్లి ఒక్కసారిగా పేలుళ్లు

- ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ తండ్రి,కొడుకులు
- కుమారుడి పరిస్థితి విషమం
- గాయపడ్డ భాదితులు నంచర్ల గ్రామస్తులు





**చిప్పగిరి,డిసెంబరు 15,ప్రభాతవార్త :** ఒకప్పుడు పొలాల్లో బాగా పనిచేసుకుంటూ 10మందికి ధీటుగా ఆ రైతు నంచర్ల గ్రామంలో నివసించే వాడు. అయితే గత ఏడాది పంటలు తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయి తనకున్న పొలాలను సైతం ఇతర రైతులకు గుత్తులకు,కౌలుకు ఇచ్చి బతుకుబాట నడిచేందుకు హైదరాబాద్‌కు కుటుంబ సభ్యులతో కలిసి చెత్త పనుల కోసం వెళ్లాడు. హైదరాబాద్‌లో రోజు మాదిరిగానే గురువారం సాయంత్రం చెత్త సేకరిస్తుండగా ఒక్కసారిగా పేలుళ్ల సంభవించి తీవ్రంగా గాయాలపాలైన సంఘటన చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాల మేరకు ఇలా వున్నాయి. నంచర్ల గ్రామానికి చెందిన ఉసేని,చంద్రలు ఈ ఏడాది తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ పట్టణానికి చెత్త పనులు చేసేందుకు వెళ్లారు. తద్వారా వచ్చే ఆదాయంతో తమ బ్రతుకు బాట ఈడ్చేవారు. రోజుమాదిరిగానే గురువారం సాయంత్రం ఉసేని,చంద్ర తన కుమారుడు సురేష్‌తో కలిసి చెత్త సేకరిస్తుండగా అక్కడ ఏ పేలుడు పదార్థం పేలిందో తెలియదు కానీ పెద్దఎత్తున శబ్దంతో కూడిన పేలుళ్ల సంభవించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ పేలుళ్ల శబ్దానికి ఒక్కసారిగా చంద్ర,ఒకవైపు, కుమారుడు సురేష్ మరోవైపు ఎగిసిపోయి పడి రక్తపు మడుగులో తీవ్ర గాయాలతో పడిపోయినట్లు చెప్పారు. సంఘటన స్థలాన్ని గమనించిన చుట్టుపక్కల వారు అంబులెన్స్‌కు, పోలీసులకు సమాచారం అందించినట్లు చెప్పారు. తీ వ్రంగా గాయపడిన ఉసేని,చంద్రలకు స్థానిక ఆసుపత్రినందు చికిత్స అందిస్తున్నట్లు ,కుమారుడు సురేష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న నంచర్లలోని బంధువులు,కుటుంబ సభ్యులు,గ్రామ సన్నిహితులు,గ్రామస్తులు భారీఎత్తున హైదరాబాద్‌కు హుటాహుటిన తరలివెళ్లారు. తరలివెళ్లారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# హౌసింగ్‌లో మాయాజాలం..!

- పాత ఇళ్లకి పెండింగ్ బిల్లుల చెల్లింపులో వసూళ్లు చేసినట్లు ఆరోపణలు..
- నీరుగారుతున్న నవరత్నాలు...పేదలందరికి ఇళ్లు(ప్రభుత్వ లక్ష్యం)...
- ఇంచార్జ్ ఏఇ వసూళ్లకు తెరలేపినట్లు లబ్దిదారుల ఆరోపణలు...

**వెల్దుర్తి,డిసెంబర్15,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలోని హౌసింగ్‌కు సంబంధించి మాయాజాలం చోటుచేసుకుంది.పాత ఇళ్లకు పెండింగ్ బిల్లుల చెల్లింపులో సచివాలయంలో పనిచేస్తున్న సంబంధిత సిబ్బంది వెల్దుర్తి పట్టణంతో పాటు గ్రామాల్లోని లబ్దిదారుల నుంచి వసూళ్లకు పాల్పడి వారికి బిల్లులు చెల్లించినట్లు పలు ఆరోపణలు ఉన్నాయి.తనకు స్వంత స్థలం ఉంది ఇళ్లు మంజూరు చేయాలంటూ చాలా మంది నిరుపేదలు స్పందనలో,హౌసింగ్ కార్యాలయంలో నేరుగా వచ్చి ధరఖాస్తు చేసుకున్న వారికి కొత్తగా ఇళ్లు మంజూరు కావడం లేదు.అయితే కొందరికి పాత వాటికి ఏకంగా బిల్లులు అవుతున్నాయంటే జిల్లా ,పత్తికొండ సబ్‌డివిజన్ హౌసింగ్ అధికారుల పర్యవేక్షణ లోపమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇక పోతే ఇక్కడ పనిచేస్తున్న హౌసింగ్ ఏఇ బదిలీ కావడంతో ఇంచార్జ్ ఏఇగా సచివాలయం సిబ్బందిని నియమించారు.ఆ సిబ్బంది ఏకంగా రెండు నుంచి మూడు గ్రామాలకు ఇంచార్జ్‌గా పనులు చేస్తున్నట్లు సమాచారం.గత నెల 26న జిల్లాకలెక్టర్ వెల్దుర్తి మండలంలోని అల్లుగుండు గ్రామం జగనన్న లే అవుట్ కాలనీని సందర్శించి లబ్దిదారులతో మాట్లాడారు.అనంతరం వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు,ఇంజనీర్ అసిస్టెంట్లు, హౌసింగ్‌శాఖకు సంబంధించిన సిబ్బందితో జిల్లాకలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఆ సమయంలో హౌసింగ్ శాఖ,ఇంజనీరింగ్ అసిస్టెంట్లపై జిల్లాకలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.ఇంటిస్థలాలు ఉండి ఇళ్లు నిర్మించుకుంటామని చెబుతున్న వారికి ఎలాంటి అవగాహన కల్పించకపోవడంతో ఇళ్లు కట్టుకునేందుకు ఎవరు ముందుకు రావడం లేదనిపిస్తుంది.ఈనెల 5వ తేది లోగా ఇళ్ల నిర్మాణాల పురోగతిపై నివేదికలు సిద్దం చేయాలని జిల్లాకలెక్టర్ అధికారుల సమీక్షలో ఆదేశించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు నిర్మించుకున్న లబ్దిదారులకు గత ప్రభుత్వాల హయంలో అరకొర బిల్లులు వచ్చి నష్టపోయారనే ఉద్దేశ్యంతో 2008 నుంచి 2018-19 వరకు పెండింగ్‌లో ఉన్న వాటిని గుర్తించి బిల్లులు చెల్లించాలని ఆదేశించింది.వెల్దుర్తి మండలంలో బిల్లు చెల్లింపులు పెండింగ్‌లో ఉన్న పాత ఇళ్లు 571 ఉన్నట్లు గుర్తించారు.ఇళ్లు నిర్మించుకున్న లబ్దిదారులను గుర్తించి వారికి బిల్లులు చెల్లించేందుకు సచివాలయంకు సంబంధించిన సంబంధిత సిబ్బందికి జిల్లా,సబ్‌డివిజన్ అధికారులు బాధ్యత అప్పజెప్పారు.వారు లబ్దిదారుల వద్దకు వెళ్లి వారు నిర్మించుకున్న ఇళ్లకు జియో ట్యాగ్,ఎంబుక్ రికార్డింగ్ చేసి పెండింగ్ బిల్లులు చెల్లించారు.బిల్లుల చెల్లింపు సమయంలో లబ్దిదారుల నుంచి వసూళ్లకు పాల్పడినట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇక ప్రధానమంత్రి ఇళ్లు మంజూరు అయ్యాక వచ్చిన బోర్డులు లబ్దిదారుల ఇంటికి అతికించి జియోట్యాగ్ చేయాలి ఆ సమయంలో వాటికి సైతం వసూళ్లు చేసినట్లు ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి.రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలో కట్టుకున్న ఇళ్లకు,స్వంతస్థలాల్లో కట్టుకుంటున్న లబ్దిదారులకు బేస్‌మట్టం నుంచి 4 ట్రాక్టర్లు ఇసుకను ఇస్తుంది.కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు గృహనిర్మాణం చేయించుకుంటే రూ.1లక్ష 80వేల రుపాయలు(హౌసింగ్ నుంచి రూ.1లక్ష యాభై వేలు,ఎంఎన్ఆర్ఇజియస్ నుంచి రూ.30వేలు) సైతం బిల్లులు చెల్లిస్తుంది.అయితే అధికారులు చేయి తడపనిదే బిల్లులు చేయనందు వల్ల నవరత్నాలు పేదలందరికి ఇళ్లు (ప్రభుత్వ లక్ష్యం) నీరుగారిపోతున్నట్లు విమర్శలు ఉన్నాయి.ఇంచార్జ్ ఏఇ వసూళ్లకు తెరలేపినట్లు లబ్దిదారులు ఆరోపిస్తున్నట్లు సమాచారం.ఈ విషయంపై పత్తికొండ సబ్‌డివిజన్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి లబ్దిదారులకు న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు : జిల్లా కలెక్టర్



**కర్నూలు, డిసెంబరు15, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ తో కలిసి జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ సర్కిల్ వద్ద ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గారు 1901 మార్చి 16 న మద్రాసు నందు గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారన్నారు.. ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని కలెక్టర్ తెలిపారు. పొట్టి శ్రీరాములు గాంధీజీ స్ఫూర్తితో సబర్మతి ఆశ్రమంలో చేరి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన దేశ భక్తుడన్నారు.. మహాత్మా గాంధీజీ అతని గురించి నాకు శ్రీరాములు వంటి పదకొండు మంది అనుచరులు మాత్రమే ఉంటే నేను ఒక సంవత్సరంలో స్వాతంత్ర్యం పొందుతాను అని వ్యాఖ్యానించినట్లు కూడా చెప్తూ ఉండే వారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న నిరాహారదీక్ష ప్రారంభించారని, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనలో 1952 డిసెంబర్ 15న అసువులు బాసారని తెలిపారు. ఆంధ్రుల కోసం ఆయన చేసిన త్యాగానికి గాను ఆయనకు అమరజీవి అనే బిరుదు ఇచ్చారని జిల్లా కలెక్టర్ తెలియచేశారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు ను ప్రతి ఒక్కరూ స్మరించుకుంటూ, ఆయన అడుగుజాడల్లో నడిచి రాష్ట్రానికి దేశానికి తమ వంతు సేవ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు ..

# అదమరిచారా మోరివద్ద... అంతేగతి సుమా..!

- ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యం
- తక్షణమే రక్షణగోడ నిర్మించాలి
- ప్రజలు, వాహనదారులు

**బండిఆత్మకూరు, డిసెంబరు 15, ప్రభాతవార్త:** సంతజూటూరు పెద్దమోరి వద్ద వాహనదారులు అదమరిచారా ప్రమాదం తప్పదు సుమా అంటూ స్థానికులు హెచ్చరిస్తున్నారు. నంద్యాల నుంచి ఆత్మకూరు వెళ్లె రహదారి సంతజూటూరు గ్రామం అంజనేయస్వామి గుడి సమీపంలో పెద్దమోరి బ్రిడ్జికి ఇరువైపుల రక్షణ గోడ లేకపోవడంతో ఇప్పటికే పలు ప్రమాదాలు జరిగాయి. రోజుకు వందల సంఖ్యలో గ్రామ ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగించే రద్దిగా ఉండే ప్రదేశం. గతవారం కిందట బైక్‌పై భార్యభర్తలు వెళ్తుండగా రక్షణగోడ లేకపోవడంతో అదుపుతప్పి బ్రిడ్జిలోపలికి పడిపోయారు. ఏమాత్రం వాహనాలతో ఏమరపాటుగా ప్రయాణించినా మోరిమీద నుండి కాల్వలో పడాల్సిందే. ఇలాంటి సంఘటనలు అనేక సార్లు జరిగినా ఆర్అండ్‌బి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రక్షణగోడ లేని బ్రిడ్జిపై ఏమైనా ప్రమాదం సంభవించి ప్రాణాలు పోయే అవకాశం లేకపోలేదు. రక్షణగోడ నిర్మించకపోవడం విచారకమని పలువురు స్థానికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు స్పందించి తక్షణమే రక్షణగోడ నిర్మాణాలు చేపట్టి ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఏపీలో వైసీపీ విముక్తి పాలన కోసం పోరాడదాం

**- మాజీ ఎమ్మెల్యే భూమా**



**నంద్యాల విద్య, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుకు అమరణ నిరాహారదీక్ష చేసి రాష్ట్రాన్ని సాధించి అమరుడైన పొట్టి శ్రీరాములు స్ఫూర్తిగా ఆంధ్రప్రదేశ్ రక్షణ కోసం, వైసీపీ పాలన విముక్తికోసం పోరాడాల్సిన సమయం అసన్నమైందని నంద్యాల మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. గురువారం అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకుపట్టణంలోని 12వ వార్డులో ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్లమెంటు కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు. వార్డు ప్రజలు, నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా భూమా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాల్లో అన్నివర్గాల ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతి లేకపోగా ఉన్న పరిశ్రమలు సైతం తరలిపోతున్నాయని యువతకు ఉపాధి కరువైందని అవేదన వ్యక్తం చేశారు. ఒక్కఛాన్స్ అంటూ ఊదరగొట్టి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని వాపోయారు. పన్నుల పేరుతో ప్రజలను వేధిస్తు ప్రజల జీవన ప్రమాణాలు దిగజారిపోయేవిదంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు, పెన్షన్లు రాక వారి కుటుంబాలు మానసిక వ్యధచెందుతున్నాయన్నారు. పట్టణంలో టిడిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులే తప్పా శిల్పా హాయాంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రజలు ఈప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు సిద్దంగా ఉన్నారని ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ఎదురుచుస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి పార్టీ అత్యధిక మెజార్టీతో అధికారంలోకి రావడం ఖాయమని ప్రతికార్యకర్త, నాయకులు అందరుకలిసి కట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం చంద్రశేఖర్ అధ్వర్యంలో నిర్వహించారు. టిడిపి బిసిసెల్ రాష్ట్ర అధికారప్రతినిధి గోవిందనాయుడు, ఖలీల్, వలి, మనోహర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వినయ్, భాస్కర్‌రెడ్డి, రామిరెడ్డితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అపార నష్టం..!

- పలు రకాల తుఫాన్‌లతో అతలాకుతలమవుతున్న రైతాంగం
- వ్యవసాయ జూదంలో బలిపశువులుగా మారిన రైతులు



**దొర్నిపాడు,డిసెంబర్15,ప్రభాతవార్త:** వ్యవసాయమే ప్రధాన క్షేత్రంగా ఉన్న భారతదేశంలో ఈ వ్యవసాయమే రైతులపాలిట శాపంగా మారింది. ఆరుగాలం కష్టపడి లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టి వేల రూపాయలను ఆర్జించి రైతులకు పుట్టిన బిడ్డల జీవితాలను ఉద్దరించాలనుకున్న రైతుల ఆశలు ఆడియాశలవుతున్నాయి.వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న రైతుల జీవితాల్లో తలవని తలంపుగా వచ్చిన తుఫానులు రైతుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి.వివరాల్లోకి వెళితే దొర్నిపాడు గ్రామానికి చెందిన రైతు బోయ గుర్రప్ప పది ఎకరాలు కౌలుకు తీసుకుని ఎకరాకు రూ.50వేల ప్రకారంగా మూడు ఎకరాలలో మిరప,ఆరు ఎకరాలలో సీడు పత్తి,ఒక ఎకరా మహేంద్ర జొన్న పంటను రూ.16లక్షలు పెట్టుబడి పెట్టి పంటలను సాగు చేశారు.ఇలాంటి రైతులను ఊహించని విధంగా వచ్చిన తుఫానులు బెంబేలెత్తిస్తున్నాయి.మండల పరిధిలోని గ్రామాలలో శనగ పంట 3295హెక్టార్లు,జొన్న 2272హెక్టార్లు, మినుము 390హెక్టార్లు,కంది 170హెక్టార్లు,మిరప 621హెక్టార్లు,వరి 991.2హెక్టార్లు,పత్తి 1038 హెక్టార్లలో మొత్తంగా 8811హెక్టార్లలో రైతులు పంటలను సాగు చేయడం జరిగింది.కాగా క్రిమిసంహారక మందులు,సేంద్రియ,రసాయనిక ఎరువుల ధరలు విపరీతంగా పెరగడంతో పెట్టుబడి రైతులకు తడిసిమోపెడవుతుంది.కృతయుగంలో రాముడి పాలనలో వ్యవసాయ పొలాల్లో సేద్యాలు చేయకుండా విత్తనాలను రైతులు పొలంలో చల్లి వస్తే క్రతువుల ప్రకారంగా వర్షాలు కురిసి బంగారు పంటలు పండేవని నానుడి.కాని ప్రస్తుత పరిస్థితులలో మనషుల మనస్తత్వాలు స్వార్థపరంగా మారి ప్రకృతి గతి తప్పి అకాల వర్షాలు కురిసి అతివృష్టి లేక అనావృష్టి పరిస్థితులు ఏర్పడుతున్నాయి.ప్రజలను ఉద్దరిస్తాయనుకున్న ప్రభుత్వాలు ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికే దిక్కులేక టికాన కొడుతున్నాయి.వ్యవసాయమే ఆధారంగా ఉన్న రైతు భారతదేశానికి వెన్నుముక అనే మాట ఒకప్పటి మాట.కాని నేడు భారతదేశానికి అన్నంపెట్టే రైతన్న ప్రభుత్వ విధానాల వల్ల,ప్రకృతి వైపరీత్యాల వల్ల అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు దాపురించాయి.ఏది ఏమైనప్పటికి ప్రభుత్వాలు మారినా,పార్టీలు మారినా రైతుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది.



## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలంప్రాజెక్టు,డిసేంబర్15,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)గురువారంనాడు శ్రీ భాగి నారాయణ శాస్త్రి మరియు వారి బృందం హైదరాబాద్ వారిచే గాత్రకచేరి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ గాత్రకచేరి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో హర హర మహదేవ,శంభోశంకర,సాంబశివాయనవే,అమ్మామహ జగదీశ్వరి తదితర గీతాలను,పలు స్తోత్రలను ఆలాపించారు.ఈ కార్యక్రమంలో కీ బోర్డు సహకారాన్ని బి.యస్.సత్యదేవ్ అందిస్తుండగా తబల సహకారాన్ని కె.పాండురంగనాథం అందించారు.కాగా ఈనిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ,బుర్రకథ,సంప్రదాయ నృత్యం, వాయిధ్య సంగీతం,భక్తిరంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## రైలు నిలుపుదల కోసం సంతకాల సేకరణ

**మద్దికెర,డిసెంబరు 15, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని రైల్వేస్టేషన్‌లో రైలు నిలుపుదల కోసం ఆపద్బాందవ సేవా సమితి ఆద్వర్యంలో గురువారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. సేవా సమితి సభ్యుడు చొక్కా సునీల్‌కుమార్ మాట్లాడుతూ రైల్వేస్టేషన్ నందు గతంలో అమరావతి,కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలబడుతుండేవని కరోనా కారణంగా నిలుపుదల చేయడం లేదన్నారు. గత రెండేళ్ల నుండి మండలంలోని రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎంపి సంజీవ్‌కుమార్,రైల్వే డిఆర్ఎం దృష్టికి తీసుకెళ్లి నప్పటికీ సమస్యను పరిష్కరించ కుండ కాలయాపన చేస్తున్నార న్నారు. ఈ సమస్యకు పరిష్కారం లభించలేదన్నారు. గతంలో మాదిరిగానే రైళ్లు నిలుపుదల చేయాలని సంతకాల సేకరణ చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు కడవలి రవికుమార్, శ్రీకాంత్, ఎమ్మార్పీ ఎస్ మండల నాయ కుడు ఆనంద్,దేవేంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# నాపరాతి పరిశ్రమ కుదేలవుతున్నా ప్రభుత్వానికి పట్టదా ..?

**(మొదటి పేజీ తరువాయి ) :** అంటూ బీసీ ప్రశ్నించారు. మరోవైపు రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గనపై కూడా బీసీ విమర్శిలు చేశారు. బనగానపల్లె నియోజకవర్గానికి చెందిన డిఎంఎఫ్ నిధులు డోన్ కు తరలిస్తున్నారని విమర్శించారు. నాపరాయి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాల్సిన బాధ్యత జిల్లా మంత్రిగా మీకు లేదా అంటూ బీసీ ప్రశ్నించారు. డిఎంఎఫ్ నిధులు ఇతర ప్రాంతాలకు తరలి వెళుతుంటే ఎమ్మెల్యే కాటసాని ఎం చేస్తున్నారంటూ బీసీ మండి పడ్డారు. రాష్ట్రంలో జగన్, బనగానపల్లెలో కాటసాని పరిపాలనలో పూర్తిగా విఫలమయ్యారని బీసీ విమర్శించారు. ఇదిలా వుంటే విజిలెన్స్ దాడులు సేల్‌టాక్స్ వేధింపులు, ఆర్టీఓల దాడులు నాపరాయి పరిశ్రమలను మరింత కుదేలు చేస్తున్నాయన్నారు. అధికారులు, పోలీసులు సైతం నేతల ఒత్తిళ్లకు తలొగ్గి ఓ వర్గాన్ని వేధిస్తున్నారని బీసీ విమర్శించారు. ఇలాంటి వాటిలో సైతం బేరసారాలు ఆడుతూ అధికార పార్టీ నేతలు కమీషన్లు దండుకుంటున్నారని బీసీ ఆరోపించారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు సిగ్గుతో తలవంచుకొని నాపరాయి పరిశ్రమల నిభంధనలు తొలగించడానికి చిత్త శుద్దితో కృషి చేయాలని అన్నారు. గని కార్మికుల సమస్యల పరిస్కారం కోసం ఎంతవరకైనా పోరాటం కొనసాగిస్తానని బీసీ పెర్కొన్నారు. అవసరమైతే ప్రభుత్వం జారీ చేసిన జీవోలపై న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. టిడిపి అధికారం చేపట్టాగానే వైసీపీ విధించిన నిభంధనలన్నీ సడలించి, నాపరాయి పరిశ్రమను ఆదుకుంటామని బీసీ హామీ ఇచ్చారు. అనంతరం బీసీకి మాజీ మంత్రి ఫరూక్ నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి, నంద్యాల రామేశ్వరరెడ్డి, విఆర్.లక్ష్మిరెడ్డి, హుశేన్‌రెడ్డి, వడ్డె కేశవ, కోటపాడు శివరామిరెడ్డి, రవిప్రకాశ్‌రెడ్డి, అంబటి ప్రకాశ్‌రెడ్డి, జయలక్ష్మిరెడ్డి, పెద్ద ఎత్తున గనుల యజమానులు, కార్మికులు పాల్గొన్నారు.

**బీసీ కి అన్ని విధాలా మద్దతుగా వుంటాం : మాజీ మంత్రి**

బీసీ జనార్ధనరెడ్డి పట్టుదల కలిగిన, ప్రజల కోసం కమిట్‌మెంట్‌తో పని చేసే నాయకుడని, ఆయనకు అన్నివిధాలా తెలుగుదేశం పార్టీతో పాటు, మామద్దతు ఎప్పుడూ వుంటుందని టిడిపి సీనియర్ నేత మాజీ మంత్రి ఫరూక్ అన్నారు. గురువారం బందార్లపల్లె దీక్షా స్థలికి చేరుకున్న ఆయన బీసీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గతంలో టిడిపి అధికారంలో వుండగా కొలిమిగుండ్ల మండలంలో తాను మంత్రిగా, ఎమ్మెల్యే కర్రా సుబ్బారెడ్డితో కలిసి వెనుకబడిన వర్గాల కోసం నాపరాయి పాలిషింగ్ యూనిట్లు ఏర్పాటు చేశామని ఫరూక్ గుర్తు చేశారు. చిన్న తరహా పరిశ్రమ అయిన నాపరాయి పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎ ంతైనా వుందని అయన అన్నారు. దీనిపై మరింత లోతుగా చర్చించి, ప్రభుత్వం దృష్టికి తీసుకవెళతామన్నారు. అధికారంలో వున్న నాయకులు చేయాల్సిన పనిని, బీసీ తన భూజాలపై వేసుకున్నారని అన్నారు. బీసీ జనార్ధనరెడ్డి లాంటి నాయకుడికి ప్రజలు అండగా వుండాల్సిన అవసరం వుందని మాజీ మంత్రి ఫరూక్ అన్నారు. బీసీకి తమ సహకారం ఎల్లప్పుడూ వుంటుందన్నారు.

**మంత్రి బుగ్గన అప్పుల మంత్రిగా మారారు : ధర్మారం**

మంత్రి బుగ్గన గతంలో పిట్ట కథల మంత్రిగా వున్నారని, ప్రస్థుతం అప్పుల మంత్రిగా మారారని డోన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ధర్మారం సుబ్బారెడ్డి విమర్శించారు. స్వతహాగా మైనింగ్ యజమాని అయిన బుగ్గన నాపరాయి పరిశ్రమల సమస్యలు పట్టావా అంటూ ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలే ఆయుధంగా వైసీపీ ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రలు ఏర్పాటు చేయాలి



**నందికొట్కూరు,డిసెంబర్ 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలని ఏఐకెఎం ఎస్ ఉమ మ్మడి జిల్లా అధ్యక్షుడు వేల్పుల అర్లప్ప డిమాండ్ చేశారు. గురువారం వర్షానికి తడిసిన పంటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి మరియు వాణిజ్య పంటలకు సరైన మద్దతు ధరలు కల్పించి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన అన్ని పంటలకు స్వామినాథన్ సిఫార్స్ మేరకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతాంగాన్ని ఆదుకుంటామని చెప్పి అధికారం చేపట్టాక రైతులను వ ట్టించుకోవడంలేదన్నారు. రైతులు అప్పుల ఊబి నుండి కోలుకునేందుకు ఖరీఫ్‌లో పండించిన వరి బస్తాకు రూ.3వేలు, కందులు, మినుములు, పెసలు, వేరుశెనగ, ప్రొద్దుతిరుగుడు పంటలకు కింటాల్‌కు రూ.10 వేలు, జొన్నలకు రూ.3500, పత్తికి రూ.15వేలు, మిర్చికి రూ.25 వేలు ప్రకటించి ఆదుకోవాలని లేని పక్షంలో రైతులతో కలిసి ఆంధోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ఐ.ఎఫ్.టి.యు.జిల్లా నాయకులు రమేష్, రైతు కూలీ సంఘం నాయకులు రామక్రిష్ప, కురుమన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు విశేష సేవలు అందించిన ఎస్పై రామమోహన్‌రెడ్డి

**-వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో సన్మానకార్యక్రమం**

**వెల్దుర్తి,డిసెంబర్15,ప్రభాతవార్త :** వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఇప్పటివరకు విధులు చేపట్టిన ఎస్సై రామమోహన్‌రెడ్డికి గురువారం వెల్దుర్తి సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో కొత్త ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి, పోలీస్‌సిబ్బంది సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సిఐ,ఎస్సై సిబ్బంది ఎస్సై రామమోహన్‌రెడ్డికి పూలమాల,శాలువలతో సన్మానించారు.ఈ సందర్భంగా డిఎస్పీ,సిఐలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి అయ్యాక ఒకచోటు నుంచి మరోకచోటుకు వెళ్లక తప్పదన్నారు.ఆయన మండల ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది,హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన నిధులు విడుదల చేయాలి




**ఆదోని,డిసెంబరు 15,ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న జగనన్న విద్యాదీవెన,వసతి దీవెన నిధులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అఖండ డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గం ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల ముందు విద్యార్థులను బైకటించి పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ధర్నా కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా అఖండ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలకోట్ల నిధులు పెండింగ్‌లో ఉన్నా ప్రభుత్వం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వం కళ్లు తెరవాలని హెచ్చరించారు. నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఫీజురీయింబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసి పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని ఇది సరైంది కాదని వెంటనే దానిని రద్దు చేసి ప్రతి విద్యార్థి ఉన్నత చదువు చదవడానికి అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వం తెచ్చిన జీఓ 77ను తక్షణమే రద్దు చేయాలని లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అనిల్,చారి,మహేష్, ఉదయ్, రాజేష్,వీరేష్,రమేష్,భాష, నవీన్,నగేష్,రవి,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ అవ్వ హుండీ లెక్కింపు

**దేవనకొండ,డిసెంబరు 15,ప్రభాతవార్త :** గద్దెరాళ్ల గ్రామంలో వెలసిన శ్రీ మారెమ్మ అవ్వ హుండీని దేవాదాయ శాఖ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి ఆద్వర్యంలో గురువారం లెక్కింపు జరిగింది. ఈ సందర్బంగా ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 15నెలల క్రితం జరిగిన హుండీ లెక్కింపు మరలా లెక్కించగా రూ.7,09,512లు వచ్చిందని తెలిపారు. హుండీ లెక్కించగా వెండి అరకిలో,అరతులం బంగారంను భక్తులు కానుకలుగా సమర్పించారని వీటిని హుండీలోనే ఉంచి డబ్బులు దేవనకొండ ఏపిజిబి బ్యాంక్‌లో జమచేయడం జరిగిందన్నారు. ఈ హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ సిబ్బంది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటలక్ష్మి కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

**- జిల్లాలో వలసలు నివారించి ఉపాధి పనులు కల్పించాలి**

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వీరశేఖర్**

**దేవనకొండ,డిసెంబరు 15,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోటకొండ గ్రామానికి చెందిన వంకాయల వెంకటలక్ష్మి తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాకు వెళ్లి పాము కాటుకు గురై మృతిచెందిన నేపథ్యంలో వారి కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వీరశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందని అందువల్ల గ్రామాలకు గ్రామాలు ఖాళీ అవుతూ వలసలు వెళుతున్నారని పేర్కొన్నారు. వలస వెళ్లిన సందర్భాలలో సరైన సౌకర్యాలు లేక వసతులు లేక అనేక ప్రమాదాలకు గురవుతూ మరణాల పాలవుతున్నారని దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం నిర్థిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటికే వ్యవసాయ సీజన్ ముగుస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉపాధి పనులు కల్పించాలన్నారు. 200రోజుల పని రూ.600లు వేతనం ఇచ్చేటట్టు ప్రభుత్వం చట్టం చేయాలని కోరారు. కోటకొండ గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ భాషా,ఉపాధ్యక్షులు యూసుఫ్ భాష,సీనియర్ నాయకులు బజారి తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాలలో ఉచిత కంటివైద్యశిభిరం

**పగిడ్యాల, డిశంబరు 15,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల ట్యాంక్ బడి పాఠశాలలో గురువారం కర్నూలు శాంతిరామ్ లేజర్ కంటివైద్యశాల తరుపున మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న సౌజన్యంలో ఉచిత కంటి వైద్యసిభిరం నిర్వహించారు. సర్పంచ్ పెరుమాల శేషన్న ఉచిత వైద్యశిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ అసుపత్రి చైర్మెన్ శాంతిరాముడు, ఎగ్జుక్యూటీవ్ డైరెక్టర్ రఘురాం, సిఈఓ రమేష్‌చంద్ర ఉచిత వైద్యశిభిరాలు నిర్వహించడం అభినందనీయమనీ సర్పంచ్ పెరుమాల శేషన్న అన్నారు. అప్తోమెట్రీస్ట్ చిన్మయ్ ఈ వైద్యశిభిరంలో 150మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. 30మందికి కంటిశుక్లాలు వుండటంతో రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో అసుపత్రికి సంబంధించి మార్కెటింగ్ మేనేజరు, అసిస్టెంట్ మేనేజరు రవితేజ, రాఘవేంద్ర అచారి, మార్కెటింగ్ సోమశేఖర్ బృందం పాల్గొన్నారు.

## పిఎంఈజిపి పథకం ద్వారా యువకులు చిరుపరిశ్రమలు స్థాపించుకోవాలి

**ఆదోని రూరల్,డిసెంబరు 15,ప్రభాతవార్త :** పిఎంఈజిపి పథకం ద్వారా ప్రతి గ్రామంలో యువతీ,యువకులు చిరు పరిశ్రమలు స్థాపించుకోవాలని పిఎంఈజిపి నోడల్ అధికారి,ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమీషన్ అసిస్టెంట్ డైరెక్టర్ కోటిరెడ్డి అన్నారు. గురువారం ఆదోని కాటన్ మర్చంట్స్ అసోసియేషన్ బిల్డింగ్ నందు ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమీషన్ అసిస్టెంట్ డైరెక్టర్ కోటిరెడ్డి,సీనియర్ అసిస్టెంట్ వెంకటనారాయణ, దేవేంద్రకుమార్,అసిస్టెంట్ డెవలప్‌మెంట్ అధికారి గౌతమ్‌ల ఆద్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి,గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ డైరెక్టర్ శివప్రసాద్,మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శ్యామలమ్మ,ఐపిఓ శివప్రసాద్,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటనారాయణ,అసిస్టెంట్ డైరెక్టర్ కోటిరెడ్డిలు పాల్గొని మాట్లాడారు. జిల్లాలో చదువులు చదివిన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కోసం చిరు పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఇతరులకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమల స్థాపనకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లాలో యువతీ,యువకులు పరిశ్రమలు స్థాపించి ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి శివప్రసాద్,యువతీ,యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టిశ్రీరాములు, సర్థార్ వల్లబాయ్‌పటేల్ వర్థంతి

**పగిడ్యాల, డిశంబరు 15,ప్రభాతవార్త :** పగిడ్యాల జెడ్పీపాఠశాలలో గురువారం ఘనంగా అమరజీవి పొట్టిశ్రీరాములు, దేశ ఉపప్రదాని, ప్రథమ హోంశాఖ మంత్రి సర్థార్ వల్లభాయ్ పటేల్ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలవువేసి నివాళ్ళుఅర్పిచారు. అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగఫలితంగా అంధ్రరాష్ట్ర అవతరించిందనీ, అదేవిధంగా 550సంస్థానాలను భారదేశంలో విలీనంచేసిన ఉక్కుమనిషి సర్థార్ వల్లభాయ్ పటేల్ అనీ వారి సేవలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానాపా ధ్యాయులు మధుసూధన రావు, ఉపాధ్యాయులు,డివి రమణారావు, లవయ్య, సుదర్శన్‌రెడ్డి, రషీద్‌మియ్య,అనురాధ,పిడి కృష్ణ, క్రీడాశ్రీతోకాల పీతాంబరెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

**గ్రంథాలయంలో పొట్టిశ్రీరాములు, పటేల్ వర్థంతి :** మండల కేంద్రమైన పగిడ్యాలలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అధ్వర్యంలో గురువారం అమరజీవి పొట్టిశ్రీరాములు, సర్థార్ వల్లభాయ్ పటేల్ వర్థతి నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు.ఈ కార్యక్రమంలో మల్లేశ్వరావు, గ్రామసేవకులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,డిసేంబర్15,ప్రభాతవార్త :** లోక కలా ్యణంకోసం దేవస్థానం గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకోని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.కాగా దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయసా ్వమివారికి పంచామృ తాభిషేకం, విశేష పూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్దరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే ్వరూపములో దత్తాత్రేయునీగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స ్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయలవారు తపస్సు చేశారని ప్రతీతి.అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

## ప్రతి పిల్లవాని పోటో తీయాలంటే ఇబ్బంది కరంగా ఉందని పీ.డి.కి వినత పత్రం

**నందికొట్కూరు,డిసెంబర్ 15,ప్రభాతవార్త:** ప్రతి రోజు అంగన్‌వాడి కేంద్రంలో ప్రతి పిల్లవానికి బరువులు తీసేటప్పుడు బరువులు ఎంటర్ చేసి పోటో తీసి కేంద్రంలోనే సబ్మిట్ చేయాలంటే సర్వర్ పనిచేయదు, ఇప్పటికే ఫ్రీస్కూల్ ఫోటో 11 గంటలలోపు పెడితేనే సబ్మిట్ అవుతుందని లేక పోతే సబ్మిట్ చేసిన అది సర్వర్‌కి వెళ్ళదు మీరు చేయలేదని లిస్టు పంపుతారని దీంతో అంగన్వాడీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిఐటియు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ఐ.సి.డి.యస్. పీడి లీలావతికి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా సిఐటియు నాయకులు కె.బాస్కర్‌రెడ్డి మాట్లాడుతు కేంద్రాలకు విలువైన సెల్‌ఫోన్లు ఇవ్వాలని అలాగే అంగన్వాడీ కేంద్రాలకు కందిపప్పు రాక పోవడంతో గర్భిణీ మరియు బాలింతలకు పిల్లలకు వండి పెట్టడం ఇబ్బంది కరంగా ఉందని వెంటనే వాటిని సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాకాస జిల్లా నాయకులు పి.పక్కీర్‌సాహెబ్, ఆంజినేయులు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు శైలజ, కృషిధ్భి, రాములమ్మ, నాగరత్నమ్మ, లక్ష్మి, అనురాధ, సుబ్బమ్మ,పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన

**నందికొట్కూరు,డిసెంబర్ 15,ప్రభాతవార్త:** కొత్తపల్లి మండల పరిధిలోని గోకవరం గ్రామంలోని శ్రీమతి గుణంపల్లి నారాయణ వైద్యశాలలో జి.పుల్లారెడ్డి దంత వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన దంత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. గురువారం డాక్టర్.మంజునాథ్ నేతృత్వంలో జరిగిన ఈ శిబిరానికి వివిధ గ్రామాల నుండి వచ్చిన దాదాపు 110మందికి దంతాలకు సంభంధించి పరీక్షలు చేశారు. ఇందులో కొంత మందికి రూట్‌కెనాల్ చికిత్స ద్వారా పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.దినేష్‌సౌమ్య, ప్రియాంక, రోహిత్, మౌనిక, చరిత, నారాయణమ్మ వైద్యశాల కో-ఆర్డినేటర్ వాసుదేవరెడ్డి, రామక్రిష్ణ, మహేష్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజా ప్రతినిధులు గ్రామాల అభివృద్దికి కృషి చేయాలి - జడ్పీచైర్మేన్'



**కొలిమిగుండ్ల, డిసెంబరు 15, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్దికి కృషి చేయాలని ఉమ్మడి కర్నూల్ జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. గురువారం మండలకేంద్రమైన కొలిమిగుండ్ల ఎంపిడిఓ కార్యాలయంలో 2023-24 గ్రామ పంచాయతీ అభివృద్ది ప్రణాళిక అనే అంశంపై ప్రజా ప్రతినిధులకు శిక్షాణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామాల అభివృద్దిలో ప్రజా ప్రతినిధుల పాత్ర అనే అంశంపై వారికి వివరించారు. అయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై ప్రజా ప్రతినిధులు అవగాహన కలిగి వుండాలని జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నాగవేణి, ఎంపిడిఓ సుబ్బరాజు, తహాశీల్దార్ ఆల్‌ఫ్రేడ్, వివిధ శాఖల అధికారులు, అయా గ్రామాలకు చెందిన గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

**సైన్స్‌ఫెయిర్ వేడుకలు ప్రారంభించిన జడ్పీచైర్మేన్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మండలస్థాయి సైన్స్‌ఫెయిర్ వేడుకలను జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన పలురకాల ప్రదర్శనలను జడ్పీచైర్మేన్ తిలకించారు. విద్యార్థుల మేధో శక్తిని పెంపొందించడానికి వైజ్ఞానిక సదస్సులు ఎంతగానో ఉపకరిస్తాయని జడ్పీచైర్మేన్ పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జిలానీ భాషా, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఉప్పలూరు క్రిష్ణారెడ్డి, సర్పంచ్‌లు నందిపాడు గుర్విరెడ్డి, నాగిశెట్టిపల్లె ఈశ్వరయ్య, విద్యాకమిటీ చైర్మేన్ గువ్వల వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఎం సోమశేఖర్, ఉపాధ్యాయులు వైవిఎస్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు పరిహారం చెల్లించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె వెంకటేశులు**




**ఆదోని రూరల్,డిసెంబరు 15,ప్రభాతవార్త :** అధిక వర్షాలు,నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు పంట నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె వెంకటేశులు డిమాండ్ చేశారు. అధిక వర్షాలు,నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆద్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు లింగన్న అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా వెంకటేశులు మాట్లాడుతూ జిల్లాలోని కౌతాళం,కోసిగి,ఆదోని,పెద్దకడుబూరు మండలాల్లో ఈ ఏడాది ఖరీఫ్,రబీ సీజన్‌లో అధిక వర్షాలు,నకిలీ విత్తనాల వల్ల రైతులు తీ వ్రంగా నష్టపోయారన్నారు. సెప్టెంబరు,అక్టోబరు,డిసెంబరు నెలల్లో కురిసిన వర్షాలకు చేతికొచ్చిన పంటలు ముఖ్యంగా పత్తి,మిరప,ఉల్లి,టమోటా,వేరుశనగ పంటలు బాగా దెబ్బతిని దిగుబడి పూర్తిగా తగ్గిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నష్టపోయిన పంట నష్టాన్ని అంచనా వేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. రైతు ఎకరానికి రూ.50వేలు పెట్టుబడి పెడితే 1 లేదా 2క్వింటాళ్లకు మించి దిగుబడి రావడం లేదన్నారు. రైతులను ఆదుకోవాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందనన్నారు. మరోపక్క నకిలీ విత్తనాల వల్ల పై నాలుగు మండలాల్లో వేలాది ఎకరాలు పంటలు నష్టపోయాయని అయినా రైతుకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం,కంపెనీలు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. నకిలీ విత్తనాలు అరికట్టడంలో ప్రభుత్వం,అధికారులు పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఈరన్న, మహానందిరెడ్డి,మల్లయ్య,పట్టణ కార్యదర్శి లక్ష్మన్న,సిపిఎం పెద్దకడుబూరు మండల కార్యదర్శి తిక్కన్న,కోసిగి మండల కన్వినర్ రాముడు,కౌతాళం కన్వినర్ ఈరన్న,ఆదోని పట్టణ కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్, తిప్పన్న,మండల కమిటీ సభ్యులు శేఖర్,అయ్యప్ప,తిక్కప్ప,కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం

**- పరిశ్రమల శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరెడ్డి**



**ఆలూరు,డిసెంబరు 15,ప్రభాతవార్త :** పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తుందని పరిశ్రమల శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో పరిశ్రమల ఏర్పాటుపై ఎంపిపి కురువ శ్రీరాములు అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటు కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించి అర్హులైన వారికి రూ.50లక్షల వరకు రుణాలతో పాటు సబ్సీడీ అందించి ప్రోత్స హిస్తుందన్నారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఏపిడి సురేష్‌బాబు, ఎంపిడిఓ అల్లాబకాష్,పిఎంఈజిపి ఏడి కోటిరెడ్డి,జిల్లా అధికారి శ్యామలమ్మ,వెంకటనారాయణ,శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి 6వ మండల పూజ మహోత్సవం



**ఆస్పరి,డిసెంబరు 15,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో శ్రీ నల్లారెడ్డి స్వామి ఆలయ ఆవరణంలో గురువారం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి 6వ మండల పూజా మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో గరుడాద్రి రామసుబ్బయ్యశాస్త్రి ఆద్వర్యంలో అయ్యప్పస్వామికి అభిషేకం, హోమం, గణపతి హోమం,సుబ్రమణ్య హోమం, అయ్యప్ప హోమం, పూర్ణా హారతి, పడిపూజ భజన,మహా మంగళారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ట్రాక్టర్ మీద కూర్చోబెట్టుకుని గ్రామ పురవీధుల గుండా అయ్యప్ప మాల ధరించిన స్వాములు,భక్తులు మేళతాళాలతో భజనలు చేస్తూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఊరేగింపు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. అనంతరం విగ్రహ దాత రాజన్నగౌడ్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత రాజన్నగౌడ్,సీనియర్ జర్నలిస్ట్ వెంకన్న,మాజీ విఆర్ఓ సీతారామిరెడ్డి,ప్రతాప్‌రెడ్డి,మాజీ జడ్‌పిటిసి రామ్‌భీంనాయుడు,మధు,గురుస్వామి, గోవిందరాజులు, అయ్యప్ప స్వాములు,నరసప్ప,సూరి,రంగస్వామి,బసవరాజు,దేవేంద్ర, నారాయణ,రామాంజని, వీరేష్,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఈకెవైసి తప్పనిసరి : ఏఓ ఆనంద్



**చిప్పగిరి,డిసెంబరు 15,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు రబీలో వేసుకున్న పంటలకు ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ఆనంద్ రైతులకు సూచించారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరి వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈకెవైసి కార్యక్రమం ప్రతి గ్రామంలో ఉన్న రైతుభరోసా కేంద్రాలలో అగ్రికల్చర్ అసిస్టెంట్స్ చేస్తున్నారని, ప్రతి రైతు కూడా రబీలో ఏ పంట అయితే వేసుకున్నారో ఆ పంటలకు మాత్రమే ఈకెవైసిలో చేసుకోవాలన్నారు. ఈకెవైసి చేసుకున్న రైతులకు మాత్రమే రైతుభరోసా కింద పంట నష్టపరిహారం,పంటల భీమా తదితర పథకాలు అందుతాయన్నారు. ప్రతిరైతు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, దగ్గరలోని ఆర్‌బికె కేంద్రాలలో అధికారులను సంప్రదించి నమోదు చేయించుకోవాలని రైతులను కోరారు.

## రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు 2022 ఎక్సలెన్స్ అవార్డ్స్

**కర్నూలు విద్య, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఇటీవల ప్రకటించిన ఎడ్ అవార్డ్స్ 2022లో రవీంద్ర కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ ఫర్ విమెన్‌కు వివిధ విభాగాలలో ఉత్తమ ప్రదర్శనకు గాను ఎక్సలెన్స్ అవార్డ్స్‌కు ఎంపిక కావడం జరిగిందని కళాశాల చైర్మన్ జివిఎం మోహన్‌కుమార్ తెలిపారు. రవీంద్ర కళాశాలకు మోస్ట్ ట్రస్టెడ్ అండ్ ప్రామిసింగ్ విమెన్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజ్ అఫ్ ద ఇయర్ 2022, ఆంధ్రప్రదేశ్ అన్నటువంటి టైటిల్‌తో పాటు ఎడ్యూకేషన్ స్టాండర్డ్ అడాప్టిబిలిటి అండ్ ప్లేస్‌మెంట్స్, అవుట్‌స్టాండింగ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ ఇనో్నవేటివ్ అప్రోచ్ ఇన్ టీచింగ్ అండ్ అకాడమిక్స్ విభాగాలలో సర్టిఫికెట్ అఫ్‌అప్రిసియేషన్ అవార్డ్స్ ప్రకటించారు. ఈ అవార్డ్స్‌లను బిగిన్‌అప్ రీసెర్చ్ ఇంటిలెజెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగుళూరు వారు 2022 సంవత్సరానికి ప్రకటించారు. ఈఅవార్డులను అందుకోవడానికి సహాయ సహకారాలు అందించిన ప్రొఫెసర్లకు తల్లిదం డ్రులకు, విద్యార్థులకు కళాశాల యాజమాన్యం తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాదుడే బాదుడు వైకాపా ప్రభుత్వాన్ని గద్దెదింపుదాం-టిడిపి



**నందికొట్కూరు,డిసెంబర్ 15,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలపై ఇష్టానుసారంగా పన్నుల భారాన్ని మోపుతున్న భాదుడే భాదుడు వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపుదామని టి.డి.పి. నాయకులు పిలుపు నిచ్చారు. గురువారం పార్టీ ఆదేశాల మేరకు పట్టణంలలోని 22వ వార్డులో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా నియోజకవర్గం టి.డి.పి. అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి మాట్లాడుతు ప్రజలు వైకాపా ప్రభుత్వం విధిస్తున్నటువంటి పన్నులను, విధ్యుత్ చార్జీలు, గ్యాస్ బిల్లులు, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను పూర్తిగా వ్యతిరేకిస్తూ ప్రజలు ఈ ప్రభుత్వాన్ని త్వరగా గద్దె దింపేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. త్వరలోనే కొత్తగా ప్రభుత్వం ఇంటి నీటి కొళాయిలకు మీటర్లు బిగిస్తున్నదని, ఇప్పటికే అనేక రకాల చెత్తపన్నులు వేయడం లాంటి చర్యలతో ప్రజలు విసుగెత్తారని, అందరు చంద్రబాబు రావాలని కోరుతున్నారన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్‌పటేల్ వర్ధంతిలను పురష్కారించుకొని వారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షకీల్ అహామ్మద్,బీసి సెల్ అధ్యక్షులు వేణుగోపాల్, లీగల్ సెల్ జాకీర్‌హుశ్శేన్, కళాకర్, నిమ్మకాయల చిన్నరాజు, బొల్లెద్దుల రాజన్న, తెలుగు యువత నాయకులు పవన్, చాంద్, ముర్తుజావలి, వెంకటేష్ పాల్గొన్నారు.

# కోడిగుడ్లను పరిశీలించి తీసుకోవాలి

## - తహశీల్దార్ భారతి



**పగిడ్యాల, డిశంబరు 15,ప్రభాతవార్త :** పాఠశాలలలో విద్యార్థులకు మధ్యాహ్నాంభోజనంతోపాటు అందజేస్తున్న కోడి గుడ్లను పరిశీలించి నాణ్యతకలిగివుంటే తీసుకోవాలనీ లేనిచో తిరష్కరించాలనీ తహశీల్దార్ భారతి, ఎంఈఓ సుభాన్ అన్నారు. గురువారం మండలంలోని బీరవోలు, వనములపాడు ప్రాథమిక పాఠశాలలతోపాటు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. మధ్యాహ్నాం భోజన పథకం పరిశీలించారు. కోడిగుడ్లు ఉడకపెట్టేముందుగా నీటిలోవేసి తేలియాడితే భాగుగాలేదనీ గుర్తించి వాటిని ఉడకబెట్టరాదన్నారు. నాణ్యత ఉన్న వాటిని అదేవిధంగా చెక్కేలు పరిశీలించి డేటువుందా లేదా అని గమనించి రుచిచూసి విద్యార్థులకు అందజేయాలన్నారు. బీరవోలులో అంగన్‌వాడీ టీచర్ సక్రమంగా గర్భిణీలకు మధ్యాహ్నాం భోజనం సరిగ్గా పెట్టలేదనీ మెనూ పాటించడంలేదనీ పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితంలేదనీ తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన అమె తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవనీ అంగన్‌వాడీ టీచర్‌ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుభాన్, అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలుగువారి ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 15, ప్రభాతవార్త:** అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతిని పురష్కరించుకొని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పిజి నరసింహులు యాదవ్, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కీ .శే.పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళ్లు అర్పించారు. ఈసందర భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యానంతరం బాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం గాంధీ సత్యం, అహింసా మార్గంలో ముందుకు వెళ్తు మొట్టమొదటి ఉద్యమాన్ని చేపట్టిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు రాష్ట్రాన్ని కొందరు స్వార్థపరులు ముక్కలు చేశారని అవశేష ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్‌కు మూడు రాజధానులంటూ ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి నాటకమాడుతున్నారని దీన్ని ఆంధ్రరాష్ట్ర ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నా మొండిగా వ్యవహారిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అకేపోగు ప్రభాకర్, కె నాగేంద్రకుమార్, పోతురాజు రవికుమార్, సోమిశెట్టి నవీన్, పిజి గోపినాథ్‌యాదవ్, తిరుపాల్‌బాబు పరమేష్,ఎస్ అబ్బాస్, టిఎన్ఎస్ఎఫ్ రామాంజనేయులు, సత్రం రామకృష్ణుడు బిసిసెల్ రామాంజనేయులు, సి కిరణ్, నాగరాజు, చంద్రకళాబాయ్,అశాలత, అఖీల్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నామ మాత్రంగా మండల మీట్

### - సమావేశాన్ని బాయ్‌కాట్ చేసిన వైస్ ఎంపీపీ రాజమ్మ
### - అరగంటకే సమావేశాన్ని ముగించిన అధికారులు

**గూడూరు, డిసెంబర్ 15, (ప్రభాతవార్త) :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగా సాగింది. గూడూరు ఎంపీపీ సునీత అధ్యక్షతన జరిగిన మండల సమావేశానికి ఎంపిడివో మాధవీలత, తాహశీల్దార్ శివరాముడు,ఎంఇవో సునీలమ్మలు హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే ప్రతి మూడు నెలలకోసారి జరిగే మండల సమావేశాల వల్ల ఒరిగింది ఏది లేదని మండల సభ్యులు వాపోయ్యారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు రావడం లేదని, బిల్లులు చెల్లించని సమావేశాలు ఎందుకని మండల ఉపాధ్యక్షురాలు రాజమ్మ , మండల కోఆప ్షన్ మెంబర్ దౌలాలు నిరసన వ్యక్తం చేస్తూ సమావేశా న్ని బాయకాట్ చేశారు. ఆ తరువాత మండల సభ్యుల వాదనలకు ఎలాంటి సమాధానం ఇవ్వలేక సమావేశాన్ని అరగంటకే ముగించారు. ఈ కార్యక్రమంలో మండల రెండవ ఉపాధ్యక్షురాలు సువార్తమ్మ, ఎంపీటీసీలు గుడిసె రంగయ్య, లతమ్మ , సర్పంచులు గోపాల్,విద్యావతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సనా,పిఆర్ ఎఇ గోపాలరావు,సూపరంటెండెంటు వెంకటేశ్వరరావు తదితరులు



# ఒక్క చాన్స్‌తో రాష్ట్ర ప్రజలను మోసం చేసిన వైకాపా ప్రభుత్వం

### :- సుజాతమ్మను అడ్డుకున్న వైకాపా నాయకులు
### :- టిడిపి ఆలూరు ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ

**ఆస్పరి,డిసెంబరు15,ప్రభాతవార్త :** ఒక్క చాన్స్ అంటూ రాష్ట్ర ప్రజలను వైకాపా ప్రభుత్వం మోసం చేసిందని టిడిపి ఆలూరు ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. గురువారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని టిడిపి మండల కన్వీనర్ పరమారెడ్డి ఆద్వర్యంలో నగరూరు,బిణిగేరి,చిగిలి గ్రామాల్లో నిర్వహించారు. ముందుగా నగరూరు గ్రామానికి వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రసంగిస్తున్న కోట్ల సుజాతమ్మను వైసిపి నాయకులు పాండు,మోహన్‌లు తమ అనుచరులతో జైజగన్ అంటూ అడ్డుకున్నారు. టిడిపి నాయకులు జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. వైసిపి నాయకులు కేంద్రమంత్రిగా పనిచేసినప్పుడు నగరూరు గ్రామానికి ఏం చేశారని సుజాతమ్మను నిలదీశారు. టిడిపి నాయకులు ఆలూరు నియోజకవర్గంలో మంత్రిగా ఉన్న గుమ్మనూరు జయరాం మీ గ్రామానికి ఏం చేశారని వైకాపా నాయకులు సమాధానం చెప్పాలని ఆమె ప్రశ్నించారు. దీంతో టిడిపి,వైకాపా కార్యకర్తల మధ్య కొద్దిసేపు వాగ్వివాదం కొనసాగింది. గ్రామపెద్దలు ఇరువురికి నచ్చజెప్పి పంపించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సభలో కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కచాన్స్ అంటూ నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు అయినా ఏ గ్రామంలో కూడా అభివృద్ధి లేదన్నారు. ప్రతి వస్తువుపై పన్నులు పెంచుతూ పేదప్రజలపై భారం మోపుతున్నారన్నారు. రాష్ట్రంలో టిడిపికి ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే వైసిపి నాయకులు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి వచ్చిన నాయకులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకుందామని గ్రామానికి వస్తే వైసిపి నాయకులు అడ్డుకుంటారా..జాగ్రత్త..అంటూ నేను తలచుకుంటే మీరు జీరోలు అవుతారన్నారు. రాబోవు ఎన్నికల్లో తెదేపా పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో టిడిపి కార్యకర్తలు గొడవలకు తావివ్వకుండ ప్రతి కార్యకర్త పనిచేసి అధికారంలోకి వచ్చేంతవరకు ఓపికతో ఉండాలన్నారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో నాయకులు తప్పెట్లతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు,మాజీ సొసైటీ చైర్మన్ నౌనేపాటి,మాజీ సొసైటీ డైరెక్టర్ కృష్ణయాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ సాలీసాహెబ్.మాజీ మండల కన్వీనర్ శ్రీనివాసులుగౌడ్,ఎస్ తిమ్మన్న,ఎంపిటిసిలు నరసప్ప,రహంతుల్లా,నాయకులు రాజ్‌కుమార్,గోపాల్,మాజీ ఎంపిటిసి ఎల్లప్ప,సుదర్శన్,సతీష్‌కుమార్,సంజప్ప,ఎర్రిస్వామి,రవీంద్ర,బద్రిస్వామి, బిణిగేరి శ్రీనివాసులు,నారాయణ,వెంకటేష్,ప్రభాకర్‌నాయుడు, చంద్ర, రామదాసు,శివ తదితరులున్నారు.

# నాటకరంగాన్ని కాపాడుకుందాం

### -తెలుగు రాష్ట్రాల 30వ వార్షిక నాటక సాహితి ఉత్సవాలు

**నంద్యాల, డిసెంబరు 15, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో నాటక సాహిత్యరంగాలను అధికమించేందుకు ప్రతిఒక్కరు తమ వంతు కర్తవ్యంగా కాపాడుకోవాలని కళారాధన కమిటీ అధ్యక్షుడు డా.మధుసూధన్‌రావు, నిర్వాహక చైర్మన్, కార్యదర్శి, ఐఎం రాష్ట్ర అధ్యక్షులు డా.రవికృష్ణలు పేర్కొన్నారు. గురువారం అజోవిభో కందాళం ఫౌండేషన్, నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ నిర్వహణలో 30వ వార్షిక తెలుగురాష్ట్రాల నాటక సాహితీ ఉత్సవాల ఏర్పాటు కార్యక్రమాన్ని కన్వీనర్ డిఎస్ఎన్ మూర్తి, ఫౌండేషన్ ప్రతినిధి రామకోటేశ్వర్‌రావు, విభాగ కార్యదర్శి ఎస్ఆర్ఎస్ ప్రసాద్ అధ్వర్యంలో ఉత్సవాల వివరాలను తెలిపారు. వారు మాట్లాడుతూ ఈఉత్సవాలు జనవరి 5,6,7,8 తేదిల్లో నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్‌హాల్‌లో నిర వ్హిహిసు_స్తున్నట్లు తెలిపారు. ఈరోజుల్లో సాంఘీక నాటకాల ప్రదర్శనలు, ఉంటాయన్నారు. 5న మినిస్టర్‌రోత్తుండు, తెల్లకల్వ, నల్లకోయిల, స్వర్ణ కమలంతో పాటు 6న సరిలేరు నికేవ్వరు, బాలసాహిత్య రచన పురస్కారం కర్నూలుకు చెందిన డా.హరికిషన్‌కు సన్మానం ఉంటాయి. 8న నాటిక పోటీల విజేతలకు



సాహితీ ఉత్సవాల కరపత్రాలను విడుదల

నగదు బహుమతులు, జ్ఞాపికలు అందిస్తారు. కార్యక్రమాలకు నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, విద్యాసంస్థల అధినేతలు డా.రామకృష్ణారెడ్డి, డా.దస్తగిరిరెడ్డి, దూరదర్శన్ మాజీ డైరెక్టరు జనరల్ డా.అనంత పద్మనాభరావుతో పాటు పలువురు పాల్గొంటారు. సమావేశంలో ఎస్ఆర్ఎస్ ప్రసాద్, రవిప్రకాష్, శ్రీకాంత్, భవనాశి నాగమహేష్, కశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయంలో ఘనంగా పొట్టిశ్రీరాములు వర్ధంతి

**నంద్యాల క్రైం, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరణ నిరాహారదీక్ష చేసి అమరజీవి అయిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికి అదర్శనీయమని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్థంతి కార్యక్రమాన్ని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి అయినమహాపురుషుడు భాషా ప్రయుక్త రాష్ట్రాలకు కారణబూతుడైనారని పేర్కొన్నారు. మహాత్మగాంధీ భోదించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే అశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహానీయుడన్నారు. సా వ్తతంత్ర్య అనంతరం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం తరుపున నిర్మాణ కార్యక్రమ అర్గనైజర్‌గా పనిచేశారు. ఆంధ్రలకు ప్రతే ్యక రాష్ట్రం లేకపోవడం వల్ల నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహించడంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందనా న్నరు. రాష్ట్ర సాధన కోసం అమరణ నిరాహారదీక్ష చేసి అమరజీవి అయిన



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న ఎస్పీ

మహాపురుషుడని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆర్ రమణ, ఎఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానం, రక్తహీనత అంశాలపై అవగాహన కార్యక్రమం



విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**బండిఆత్మకూరు, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అధ్వర్యంలో రక్తగ్రూపుల నిర్ధారణ, బ్లడ్‌గ్రూపింగ్ కార్డుల పంపిణి కార్యక్రమం సంతజూటూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి నంద్యాల జిల్లా బ్రాంచి అధ్వర యంలో యు నౌ యువర్ బ్లడ్ గ్రూప్ మీరక్త గ్రూపును తెలుసుకొండి అనే కార్యక్రమంలో భాగంగా సంతజూటూరు ఉన్నత పాఠశాలలో రక్తగ్రూపులు, రక్తదానం, రక్తహీనత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రెడ్‌క్రాస్ సొసైటి జిల్లా కోశాధికారి నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈసందర భంగా రెడ్ క్రాస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రెడ్‌క్రాస్ అధ్వర్యంలో ప్రతిఒక్కరికి రక్తదానంపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా సంతజూటూరు ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 100 మంది విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించి గ్రూపింగ్ కార్డులు పంపిణి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అన్ని కళాశాలల్లో, ఉన్నత పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి రక్తదానం, రక్తహీనత గురించిమాత్రమే కాకుండా ప్రకృతీ వైపరీతా ్యలు, ప్రధమచికిత్స, నాయకత్వ లక్షణాలు తదితర అంశాలపై రెడ్‌క్రాస్ అధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి, కోశాధికారి నాగేశ్వర్‌రావు,రెడ్‌క్రాస్ నాయకులు శ్రీనివాసులు, వెంకటేష్, జమ్మన్న, షరీఫ్, డిఎఫ్ఓ రాజునాయక్, పాఠశాల ఉపాధ్యాయులు శ్యామలా, రంగస్వామి, కేశవరావు, ల్యాబ్ టెక్నిషియన్స్ చాంద్‌బాష, దిలిప్, భూపని వెంకటరమణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి నూతన ఎస్సైగా పదవీబాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్‌రెడ్డి



**వెల్దుర్తి,డిసెంబర్15,ప్రభాతవార్త :** వెలు ద్ర్తి పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా పి.చంద్రశేఖర్‌రెడ్డి గురువారం పదవీబాధ్యతలు చేపట్టారు.వెల్దుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యుగంధర్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.పోలీస్‌స్టేషన్ సిబ ్బందిని పరిచయం చేసుకున్నారు.ఈ సందర్బంగా ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడేది లేదన్నారు.అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, పేకాట,నాటుసారా,బెల్టుషా పువంటి వాటి నిర్వహాణ లేకుండా మండల ప్రజలు పోలీసులకు సహాకారం అందించాలన్నారు.ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించేదిలేదన్నారు.

# అనుమానితుల వివరాలు తెలియజేయండి



ఫోటో నం. 15 ఆదోనిలీగల్ 01. కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

**ఆదోనిలీగల్, డిశంబర్15, ప్రభాతవార్త ;** ఆదోని రైలే వ్స్టేషన్‌లో పోలీసులు హమాలీలకు, సిబ్బందికి గురువారం ఎస్ఐ రామస్వామి కౌన్సెలింగ్ నిర్వహించారు. రైలే వ్స్టేషన్‌లో అనుమానస్పదంగా తిరుగుతున్న వారి వివరాలను వెంటనే తమకు తెలియజేయాలని కోరారు. రైళ్లలో కొత్త వ్యక్తుల ప్రయాణం, రైళ్లలో కర్నాటక మద్యం దిగుమతి, జీరోలో దిగుమతి అవుతున్న బంగారం, వ్యాపారుల సమాచారంపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసులకు ఎస్ఐ సూచించారు. అనుమానితులు ఎవరు కనిపించినా వెంటనే రైలే ్వ పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు




**బనగానపల్లె,డిసెంబర్15,ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని మండలంలోని యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ధనలక్ష్మి,లక్ష్మిప్రియలు అన్నారు.కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏర్పాటుచేసిన న్యూట్రీగార్డెన్‌ను వారు పరిశీలించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయ పద్దతులు పాటించాలని రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు.రసాయనిక మందులులేని ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు.అలాగే పాతపాడు ఎంపిపి స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి సహకారంతో రైతు పొలంలో వేసిన సూర్యమండలంలోని న్యూట్రిగార్డెన్‌ను వారు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,రైతులు పాల్గొన్నారు.

# 19న మార్కెట్ యాడు చైర్మన్ కానాల.కామేశ్వరమ్మ ప్రమాణస్వీకారము



**కోవెలకుంట్ల,డివంబరు 15ప్రభాతవార్త :** కోవెలకుంట్ల మార్కెట్ యాడు చైర్మన్ బివి నాగర్జునరెడ్డి పదవి కాలం ముగియడముతో అయన స్థానములో వారి పినతండ్రి కానాల.చంద్రశేఖరరెడ్డి సతీమణి కానాల.కామేశ్వరమ్మను మార్కెట్ యాడు చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈమె ఈ నెల 19న ప్రమాణ స్వీకారము చేయనున్నారు.ప్రమాణ స్వీకారము స్థానిక కృష్ణతేజ ఫంక్షన్ హాలు నందు నిర్వహిస్తున్నారు. యాడు ఏర్పడినప్పటి నుండి ఇంత వరకు మహిళలు ఎవరు చెర్మన్‌గా ఎన్నిక కాలేదు. మొదటి సారిగా కోవెలకుంట్ల మార్కెట్ యాడుకు మహిళ చైర్మన్‌గా ఎన్నిక అయింది.ఈమె మాజీ యంయల్ఏ స్వర్గీయ కానాల.అంకిరెడ్డి కోడలు కావడము విశేషము. అలాగే ఈమె భర్త కూడగా కోవెలకుంట్ల మేజరు పంచాయితీకి సర్పంచుగా పని చేశారు. అందుకే కామేశ్వరమ్మకు ఈ చైర్మన్ పదవి వరించిందని అంటున్నారు.ఈ ప్రమాణస్వీకారమునకు స్థానిక యంయల్ఏ కాటసానిరామిరెడ్డి హాజరు అవుతారు. ఈమెతో పాటు మరికొంత మంది డైరెక్టర్లు, అలాగే వైస్ చైర్మన్ కూడా ప్రమాణ స్వీకారము చేస్తారు.

# పొట్టిశ్రీరాములు త్యాగాన్ని మరువరాదు



**వెల్దుర్తి,డిసెంబర్15,ప్రభాతవార్త :** అమరజీవి పొట్టిశ్రీరాములు ఆంధ్రరాష్ట్ర అవతరణకై ప్రాణాలర్పించిన త్యాగాన్ని యువత మరువరాదన్నారు.స్థానిక శాఖగ్రంథాలయంలో గురువారం పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రంథాలయాధికారిణి కవితబాయి,కమిటీ సభ్యులు వి.యం.హరిసింహానాయుడు,దివాన్‌వలితో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన ఈ రాష్ట్ర ప్రజల కోసం చేసిన సేవలు ఎనలేనివన్నారు.ఆయన ఆస్తిపాస్తులను కుటుంబసభ్యులకు పంచిపెట్టి,గాంధీజీ అనుయాయిగా సబర్మతి ఆశ్రమంలో చేరాడు.స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు.ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు హరిసింహానాయుడు,సినీనటుడు దివాన్‌వలి, రామయ్యఆచారి,బాష తదితరులు పాల్గొన్నారు.

# చేతి వృత్తుల కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలి




**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** చేతివృత్తుల కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని చేతి వృత్తుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామాంజనేయులు డిమాండ్ చేశారు. చేతివృత్తుల కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తు డిసెంబరు 20 తేదిన విజయవాడలో ధర్నా నిర్వహిసు_స్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి చేతివృత్తిదారులు కదిలిరావాలని చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార ్యదర్శి తెలిపారు. పట్టణంలోని సాయిబాబానగర్‌లో స్వామిరెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో విలేఖరులతో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబాఫక్రుద్దిన్, సుబ్బయ్య, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏ సుబ్బరాయుడులు పాల్గొని మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు రాజన్నరాజ్యం తెస్తామని చేతి వృత్తుల, కష్టజీవుల సమస్యలపై సంక్షేమం కోసం కృషిచేస్తానని ఇచ్చిన వాగ్దానాలు అధికారంలోకి వచ్చాక మరిచారని విమర్శించారు.

# బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పోరాడుదాం

### -విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడుగా ఎన్నికైన దిలిప్



**నంద్యాల విద్య, డిసెంబరు 15, ప్రభాతవార్త:** బడుగు బలహీన, అట్టడు వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేస్తానని ఎసీ ్స, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులుగా ఎన్నికైన దిలిప్‌రాజు పేర్కొన్నారు. గురువారం నంద్యాల రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసి అధ్వర్యంలో ప్రతే ్యక కార్యక్రమాన్ని నిర్వహించారు. జేఏసి నేతలు రామినేని రాజునాయుడు, బందెల ఓబులేసు, పూల వెంకట్, రవీంధ్రనాయక్, వేణుమాదవ్‌రెడ్డి, కుమార్‌లు మాట్లాడారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ప్రజల అభ్యున్నతికి నిష్పక్షపాతంగా వ్యవహారిస్తు సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ,బిసి మైనార్టీ వర్గాల ప్రజలు చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందని ఇంకా గ్రామాల్లో అంటరానితనం వ్యవస ్థను రూపుమాపేందుకు అందరం కలిసికట్టుగా కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి స్థాయిలో నుంచి అనేక ఉద్యమాలు చేసి విద్యార్థులకు సమస్యలు పరిష్కరించిన విధంగానే గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో కార్యకర్తలు పాల్గొన్నారు.


NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635, Mail ID- rm.secunderabad@indiaseeds.com

E-TENDER NOTICE(NIT)

E-Tenders are invited "FROM REPUTED AND EXPERIENCED CUSTOM PROCESSORS FOR PROCESSING, PACKING & STORAGE OF JUTE SEEDS ON RATE CONTRACT BASIS. The tender documents may be seen and downloaded from NSC website www.indiaseeds.com or https://indiaseeds.enivida.com. The last date for submission of Bids is 06.01.2023 at 03.00 P.M. and will be opened on same day at 03.30 P.M. The detailed terms and conditions can be seen from tender documents. Any changes will be placed only on NSC web-site.

F. No. Engg 2(01)/ Jute-KH.22/NSC: HYD/22-23/ (A Britto)
Date: 15.12.2022 Regional Manager

## పిల్లల సంపూర్ణ ఎదుగుదలకు చర్యలు తీసుకోవాలి -పీడీ



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ

**నందికొట్కూరు,డిసెంబర్ 15,ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల సంపూర్ణ ఎదుగుదలకు చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ఐ.సి.డి.స్ ప్రాజెక్టు డైరెక్టర్ వి.లీలావతి తెలిపారు. గురువారం స్థానిక ఐ.సి.డి.ఎస్. కార్యాలయంలో జరిగిన ప్రాజెక్టు సమావేశానికి హాజరయ్యారు. పిల్లల ఎదుగుదల గురించి ఇచ్చే అంగన్వాడీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు ఇందులో 0.5 సంవత్సరాల పిల్లల యొక్క ఎదుగుదల అనేది ఎక్కడ ఆగిపోయిందో అనగా బుద్ధి మాంద్యం, శారీరక వికలాంగులు, మానసిక వికలాంగులను ముందుగానే గుర్తించి వారి తల్లిదండ్రులకు వీడియో ద్వారా యాప్‌లో ప్రశ్నావళి ద్వారా బిడ్డ యొక్క ఎదుగుదలను తెలుసుకోవచ్చు. అలాగే 0.5సంవత్సరాల పిల్లందరికి ఖచ్చితమైన బరువు ఎత్తులు తీసి పిల్లల వయస్సుకు తగిన బరువు, ఎత్తు తగ్గ బరువు, వయస్సుకు తగ్గ ఎత్తును గుర్తించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలచే లింగ వివక్షతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో క్రేన్ గ్రో సంస్థ రీజినల్ హెడ్ బి.ఆర్.రఘురాం, సి.డి.పి.ఓ.కోటేశ్వరీ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## రేణుక, మహేశ్వరిల అంత్యక్రియలు పూర్తి



అంత్యక్రియలు చేస్తున్న దృశ్యం

**ఓర్వకల్, డిశంబర్15, ప్రభాతవార్త ;** మండల పరిధిలోని నన్నూరులోని పొలాల్లో వివాహితులు రేణుక, మహేశ్వరిలు అతి కిరాతకంగా హత్యగావించబడిన విషయం పాఠకులకు విధితమే. గురువారం రాత్రి రేణుక, మహేశ్వరిల మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు. రేణుక, మహేశ్వరిల బంధువులు పెద్ద సంఖ్యలో అంత్యక్రియలకు తరలివచ్చారు. నన్నూరులోని వారి అత్తారింటికి సమీపంలోని ఖాళీ స్థలంలోనే అంత్యక్రియలు పూర్తి చేశారు. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి హుండీ లెక్కింపు

### - రూ.59 వేల ఆదాయం



హుండీ డబ్బులు లెక్కిస్తున్న భక్తులు

**మిడుతూరు, డిశంబర్15, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులో వెలిసిన చారిత్రాత్మక దేవాలయమైన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమం దేవదాయశాఖ అధికారులు గురువారం చేపట్టారు. కరోనా మహమ్మారి ఉధృతంగా ఉండడం వల్ల గత రెండు సంవత్సరాలుగా హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టలేదు. కాగా 2019 సంవత్సరం మే నెల నుంచి 2022 డిశంబర్ నెల వరకు హుండీ లెక్కించగా భక్తుల నుంచి రూ.59,935 ఆదాయం సమకూరిందన్నారు. గతం కంటే ఇప్పుడు భక్తుల నుంచి ఆదాయం పెరిగింది. ఈ కార్యక్రమంలో ప్యాపిలీ గ్రూప్ ఈఓ నాగిరెడ్డి, ఈఓ గొరైడి, ఉప సర్పంచ్ తువ్వ లోకేశ్వర్‌రెడ్డి, మాజీ ధర్మకర్త రామ్మోహన్, జక్కుల వెంకటేశ్వర్లు, పురోహితులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మేము సంతకాల సర్పంచులమేనా.

### నాగలూటి సర్పంచ్ ఉషారాణి

**మిడుతూరు, డిశంబర్15, ప్రభాతవార్త ;** మూడు నెలలకోసారి మండలాభివృద్ధి కార్యాలయంలో జరిగే మండల సర్వసభ్య సమావేశం సమస్యల పరిష్కార వేదిక. కాగా ఇటీవల జరుగుతున్న సర్వసభ్య సమావేశంపై ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కారణం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నారు కానీ పరిష్కారం కాని సమస్యలు, అంతా సమస్యల గోల, అధికార పార్టీ ప్రజాప్రతనిధులకే కొందరు అధికారులు, సిబ్బంది మాటే వినని వైనం. ఎవరికి చెప్పుకోవాలి, ఉన్న సమయం అంతా తలలు ఊపే వారే అంతేగాకుండా ప్రజాప్రతినిధులు ఎవరైనా ప్రశ్నించే హక్కు ఉండంటారు. కాదు సమస్య లేవనెత్తుతున్న పనులు జరగడంలేదని అధికార పార్టీ నాయకుల్లో ఆవేదన. మాకు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పథకాల అమలు కార్యక్రమాల గురించి తెలియజేయడంలేదని, మేము సంతకాలకే పరిమితమా అని నాగలూటి సర్పంచ్ ఉషారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో మొదటి సమాచారం అందాల్సిన మాకు మమ్ములను నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలాంటి పరిస్థితి మునుపెన్నడూ చూడలేదన్నారు. దేనికైనా ఒక హద్దు ఉంటుంది, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం తమ వద్దకు వస్తే మా పనులే కానప్పుడు వారి పనులు ఎప్పుడూ చేస్తామని భవిష్యత్‌లో ప్రజల ముందుకు వెళ్లాలంటే ఎలా అంటూ సర్పంచ్ అధికారులను నిలదీశారు. దీంతో స్పందించిన ఎంపీడీఓ జీఎంఎస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు ఎవరినైన్నాప్రశ్నించే హక్కు ఉందని, పనితీరు బాగా లేని మాట వినని సిబ్బంది కానీ, వాలంటీర్లపై కానీ తగు ఆధారాలతో తమకు నివేదిక ఇస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, తహసీల్దార్ సిరాజుద్దీన్, ఏఓ పీరునాయక్, ఎంఈఓ మౌలాలి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### - రూ.40లక్షలతో సిసిరోడ్లు,డ్రైనేజీ పనులకు భూమిపూజ

### - ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి



భూమిపూజ చేస్తున్న గుమ్మనూరు నారాయణస్వామి

**హోళగుంద,డిసెంబరు 15,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. గురువారం హోళగుంద మేజర్ గ్రామ పంచాయతీలోని ఎస్‌సి కాలనీ,బిసి కాలనీ,రాజనగర్ కాలనీల్లో సిసిరోడ్లు,డ్రైనేజీ పనులకు మండల కన్వీనర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా,సర్పంచ్ తనయుడు చలవాది పంపాపతి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ కోగిలతోట శేషప్ప,బోర్డు అడ్వైజరింగ్ చైర్మన్ ఇంగళదహాలు మల్లికార్జున,వైస్ చైర్మన్ కుమారస్వామి, నాయకులతో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్బంగా నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన నిధులతో ఈ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కాలనీలు ఏర్పడి దశాబ్దాలు గడిచినప్పటి నుండి ఇప్పటివరకు సిసిరోడ్లు,డ్రైనేజీలకు నోచుకోలేని వీధులలో మండల నాయకులు గుర్తించి సిసిరోడ్లు,డ్రైనేజీ నిర్మాణాలకు శ్రీకారం చుట్టామన్నారు. సిఎం జగన్ మూడేళ్ల పాలన స్వర్ణయుగంలా ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అనంతరం కడ్లెమాగి వద్ద ఉన్న వైఎస్సార్ జగనన్న కాలనీల్లో థర్డ్ పార్టీ వారు నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రాష్ట్రంలోని నిరుపేద అక్కచెల్లెమ్మల కోసం నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణ పనులలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు తమ ఇళ్లు క్యూరింగ్ చేసుకోవడానికి నీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అలాగే కాలనీల్లో విద్యుత్ స్థంబాలు పాతి కరెంటు కనెక్షన్లు ఇచ్చారే తప్ప ట్రాన్స్‌ఫార్మర్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుమ్మనూరు నారాయణకు తెలిపారు. స్పందించిన ఆయన పిడితో ఫోన్‌లో మాట్లాడి వారంలో సమస్యలు పరిష్కరించాలని కోరారు. అలాగే బస్టాండ్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు ప్రధాన రహదారికి సిసిరోడ్డు మంజూరైందని త్వరలోనే ప్రారంభోత్సవం చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు,ఉపసర్పంచ్ భర్త దొడ్డబసప్ప,సోమిరెడ్డి,రామకృష్ణ,వైస్ ఎంపిపి భర్త హనుమప్ప,ఎంపిడిఓ దాసునాయక్,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,కోఆప్షన్ సభ్యులు సాయిభేష్,షేక్షావలి.ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,వాలంటరీలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసిలకు 56 కార్పొరేషన్లు..

# వాటికి నిధులు మరిచారా

### -బిసిల తలరాతలు మారవా? - బిసి సంఘాల ఆందోళన



సమావేశంలో నిరసన వ్యక్తం చేస్తున్న బిసిలు

**నంద్యాల విద్య, డిసెంబరు 15, ప్రభాతవార్త:** స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా బిసిల జీవితాలు అంధకారంలో మగ్గుతున్నాయని రాష్ట్ర బిసి ప్రచార కమిటీ నిర్వాహకులు పి బాలచంద్రుడు, బిసిసెల్ అధికార ప్రతినిధి గోవిందనాయుడు, రవిబాబు, రఘురాముడు, రాము, మధు, రంగనాథ్‌లు పేర్కొన్నారు. గురువారం ఓ ప్రైవేట్ కళాశాలలో బిసి సంఘాల అధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 19వ తేదిన ఉమ్మడి కర్నూలు జిల్లా కేంద్రమైన శ్రీకృష్ణదేవరాయ సర్కిల్‌లో రిలే నిరాహారదీక్ష చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈసందరర్భంగా వారు మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా బిసిలతో జెండా మోయిస్తారు, బిసిల అజెండా అడిగితే దూరంగా పెడుతున్నారని అరోపించారు. ఈప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా బిసిలకు ఎలాంటి బడ్జెట్ కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందన్నారు. 139 బిసి కులాలకు 56 బిసి కార్పొరేషన్‌లు ఏర్పాటుచేసి ఇంతవరకు ఒక్కపైసా బడ్జెట్ కేటాయించలేదని కనీసం కూర్చొవడానికి కుర్చీలు ఏర్పాటు చేయలేదని, వీరిని ఉత్సవ విగ్రహాలుగా తప్పా వారిపై ఎలాంటి ప్రేమలేదన్నారు. స్థానిక సంస్థల్లో 34 శాతం ఉన్న బిసి రిజర్వేషన్‌ను 24 శాతానికి తగ్గించడం జగిందని తగ్గించిన రిజర్వేషన్లపై హైకోర్టులో ఎందుకు అప్పిలు చేయలేదని ప్రశ్నించారు. అమ్మఒడి పథకంలో ప్రైవేట్ పాఠశాలలు తొలగించి పూర్తిగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వర్తించేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. విద్యాదీవెన, విద్యాకానుక అప్లయిచేసిన ప్రతివిద్యార్థికి పథకం వర్తింప చేయాలని, బిసిల కులగణన జరపాలి. బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి, పిజి చేసే బిసి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పథకం కొనసాగించాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్‌విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మొటిక్‌చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు బిసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించేందుకు కృషి చేస్తా



మాట్లాడుతున్న మాజీ మంత్రి మారెప్ప

**ఆలూరు,డిసెంబరు 15,ప్రభాతవార్త :** బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించేందుకు కృషి చేస్తానని మాజీ మంత్రి,ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలింటి మారెప్ప అన్నారు. గురువారం ఆలూరులో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మూలింటి మారెప్ప మాటాడుతూ బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు అన్ని పార్టీలు ఏకం కావాలన్నారు. కేంద్రంలో అవినీతి పెట్రేగిపోయిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆర్థిక నేరగాళ్లను పెట్టి పోషిస్తున్నారని ఆరోపించారు. భారతదేశంలోని ముఖ్యమంత్రులను గుప్పెట్లో పెట్టుకునేందుకు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగా ఏపి,తెలంగాణ రాష్ట్రాల సిఎంలను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారన్నారు. రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని మంత్రులు అవినీతి అక్రమాలకు పాల్పడకుండ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. రానున్న ఎన్నికల్లో తాను ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడమే కాకుండ ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీ వర్గాలకు ఎమ్మెల్యే,ఎంపి టికెట్లు కేటాయిస్తామన్నారు. అవినీతి రహిత సమాజాన్ని స్థాపించడమే తమ లక్ష్యమన్నారు. రాష్ట్ర మంత్రిగా ఉమ్మడి రాష్ట్రంలో పని చేశానని ఎలాంటి వివాదాలకు చోటులేకుండ అభివృద్ధే ధ్యేయంగా తన పరిపాలన కొనసాగించానన్నారు. తనకు రాజకీయ బిక్ష పెట్టిన దివంగత మాజీ ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి,కోట్ల విజయభాస్కర్‌రెడ్డి విగ్రహాలను ఆలూరులో నెలకొల్పుతానని పేర్కొన్నారు. దళితుల సంక్షేమానికి కేటాయిస్తున్న రూ.9500కోట్లు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల దళితులు నిర్వీర్యం అయ్యారని పేర్కొన్నారు.

## ఘనంగా అమరజీవి 70వ వర్ధంతి



**కర్నూలు జిల్లా పరిషత్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** అమరజీవి శ్రీపొట్టిశ్రీరాములు 70వ వర్ధంతిని కర్నూలు జిల్లా పరిషత్‌మినీ సమావేశం హాలులో గురువారం ఘనంగా నిర్వహించారు. జడ్పీ డిప్యూటీ సిఈఓ ఇ.వి.సుబారెడ్డి, ఏఓలు, సిబ్బంది అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఈఓ ఇ.వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో 1901 మార్చిన 16న జన్మించారని అన్నారు. తెలుగుమాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుతూ 1952న పొట్టి శ్రీరాములు 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ డిసెంబర్ 15న అంర్రాత్రి కన్నుమూశారన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మత్యాగం ఫలితంగా దక్షిణ భారత దేశంలో పరిస్థితులు మారి భాషా ప్రయుక్త రాష్ట్రాలు తెలుగుమాట్లాడేవారంతా ఒకటిగా ఉండాలని ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేశారని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## అంగన్‌వాడీ టీచర్, సూపర్‌వైజర్లకు మెమోలు

### - ప్రభాతవార్తకు స్పందన

**నంద్యాల, డిసెంబరు 15, ప్రభాతవార్త:** మహానంది మండలం తమడపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో పురుగులు పట్టిన కందిపప్పు అనే వార్తకు స్పందించిన అధికారులు టీచర్, సూపర్‌వైజర్లకు మెమోలు జారీచేసినట్లు తెలిపారు. ఉన్నతాధికారి ఉషారాణి వారికి మెమోలు జారీ చేశారు. 24 గంటల్లో సమాధానాలు ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. చిన్నారులకు పురుగులు పట్టిన కందిపప్పు వడ్డిస్తున్నారని అరోపణలు వచ్చాయి. అధికారులు చోద్యం చుస్తున్నారని విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారని ఈనెల 14న ప్రభాతవార్తలో ప్రచురితమైన వార్తకు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ స్పందించి వెంటనే విచారణ చేసి నివేదిక అందించాలని ఐసిడిఎస్ పిడి లీలావతిని అదేశించారు. అంగన్‌వాడీ అయా విడియోలో మాట్లాడుతూ నేను చెప్పినమాట టీచర్ వినడం లేదని మాట్లాడారు. దీనిపై అధికారులు కేంద్రానికి వెళి గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యార్థులను ప్రశ్నించారు. సమగ్ర నివేదికను కలెక్టరుకు ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్నారు.

## రామాలయంలో మహారథోత్సవ కార్యక్రమం

### - రూ.40 లక్షలతో 18 అడుగుల దివ్య రథోత్సవ కార్యక్రమాన్ని భక్తుల కోలాహాళం



నూతన దివ్యరథంతో కార్యక్రమాలు

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** పట్టణంలోని సంజీవనగర్ రామాలయంలో భగవత్ సేవా సమాజ్ అధ్వర్యంలో గురువారం 18 అడుగుల దివ్య మహారథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రిత్వికుల అశీరార్వదం, స్వామికటాక్షం కోసం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. క్రమపద్ధతిలో కార్యక్రమాన్ని అధ్యక్షులు సముద్రాల సూరయ్య, ప్రధాన కార్యదర్శి వంకధార మధుసూదన్‌రావు, కోశాధికారి మాఘం గురుప్రసాద్, కార్యదర్శి దేవరశెట్టి శ్రీనివాసుల అధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 18 అడుగుల మహారథోత్సవాన్ని నిర్మించడంతో రెండురోజుల పాటు అనేక పూజా హోమం కార్యక్రమాలు నిర్విరామంగాచేపట్టారు. ఆలయ అర్చకులు శ్రీకాంత్ అధ్వర్యంలో పుష్పగిరి నుంచి వచ్చిన చెన్నకేశవస్వామి, ప్రధాన అర్చకులు మురళీ, మనికంఠ, అఖిల్ దీక్షతుల అర్చకత్వంలో దాతల సమక్షంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వక్షేణారాధన మొదలు అనేక పూజకార్యక్రమాలు, హోమా కార్యక్రమాలు, అభిషేకం కార్యక్రమాలు చేపట్టారు. సుమారు రూ.40 లక్షలతో ఏర్పాటు చేసిన ఈనూతన రథంకు దర్పణంలో అభిషేకం, ఉత్సవమూర్తులకు మహారథంలో అస్తానం, నూతన మహారధ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. భగవత్‌సేవా సమాజ్ కమిటీ సభ్యులందరు వేద ఆశీరార్వదంతో సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. సమావేశంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనా న్నరు.

## విద్యుత్తు ను వృధా చేయవద్దు

### - జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు

**కర్నూలు, డిసెంబరు 15, ప్రభాతవార్త :** విలువైన విద్యుత్తు ను వృధా చేయవద్దని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు..డిసెంబర్ 14 నుండి డిసెంబరు 20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఇంటింటా కరెంటు పొదుపు-ఊరంతా వెలుగు అనే నినాదంతో కూడిన పోస్టర్లను గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు విద్యుత్తును పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు.. మూడు లేదా అంతకంటే ఎక్కువ స్టార్లు ఉన్న గృహోపకరణాల వాడకం వలన 30 శాతం విద్యుత్ ఆదా అవుతుందని కలెక్టర్ తెలిపారు.. అవసరం లేని సమయాల్లో కూడా విద్యుత్ ను వాడి వృధా చేయొద్దని సూచించారు.. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ ఉమాపతి, సిపివో అప్పలకొండ, డిపిఒ నాగరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ బ్లడ్ కలెక్షన్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**కర్నూలు, డిసెంబరు 15, ప్రభాతవార్త :** 75 లక్షల రూపాయల విలువ గల మొబైల్ బ్లడ్ కలెక్షన్ వాహనాన్ని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. గురువారం కర్నూలు నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం ఆవరణములో 75 లక్షల రూపాయల విలువ గల మొబైల్ బ్లడ్ కలెక్షన్ వాహనాన్ని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు మరియు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గోవిందరెడ్డితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మొబైల్ బ్లడ్ కలెక్షన్ వాహనంలోని అధునాతన పరికరాల ఏర్పాట్లను పరిశీలించారు, తొలుతగా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు హెన్రీ డ్యునంట్ చిత్రపటానికి పూలమాలతో అలంకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన రాష్ట్రానికి న్యూఢిల్లీ ఐఆర్‌సిఎస్, ఎన్‌హెచ్‌క్యూ వారి ఆర్థిక సహాయంతో నూతనంగా 6 మొబైల్ బ్లడ్ కలెక్షన్ వాహనాలు మంజూరు చేశారు. అందులో కర్నూలు జిల్లాకు ఒకటి కేటాయించడం జరిగిందని ఈవాహనంలో బ్లడ్ డొనర్ల నుండి బ్లడ్ తీసుకోవడానికి అధునాతన పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈవాహనానికి ఏసీ, మరియు జనరేటర్ ఏర్పాటు చేయడం జరిగింది. వాహనంలో ఒకేసారి ముగ్గురు డొనర్ల నుండి రక్త సేకరణ చేసుకోవచ్చన్నారు. రక్తం సేకరణ వెంటనే ఆటోమేటిగ్గా బ్లడ్ తీసుకోవడం స్టాప్ అయిపోతుంది అన్నారు. ఈవాహనం ద్వారా మారుమూల గ్రామాలలో బ్లడ్ డొనర్ల దగ్గరికి వెళ్లి బ్లడ్ సేకరించుకోవచ్చు అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కేజీ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో బ్లడ్ కలెక్షన్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నామని ఈ బ్లడ్ కలెక్షన్ క్యాంపులు మారుమూల ప్రాంతంలో నిర్వహించుటకు అనుగుణంగా అన్ని హంగులతో కలిగిన వాహనం మన జిల్లాకు రావడం ఎంతో సంతోషమన్నారు. ఈ వాహనంలో బ్లడ్ కలెక్షన్ కొరకు అవసరమైన అధునాతన టెక్నాలజీని వినియోగించి వాహనాన్ని అన్ని హంగులతో ఏర్పాటు చేశారన్నారు. మన జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సహాయ సహకారాలతో బ్లడ్ కలెక్షన్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. దీనికి ప్రజలు ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛంద సంస్థల వారు ముందుకు వచ్చి బ్లడ్ డొనేట్ చేయాలన్నారు.

## లబ్ధిదారురాలి ఇంటికి వెళ్ళి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



సి..యం.రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

**నందికొట్కూరు,డిసెంబర్ 15,ప్రభాతవార్త:** పట్టణంలోని 25వ వార్డులో బి.అనురాధ అనే మహిళ బ్రైన్‌ట్యూమర్ వ్యాధికి గురై చికిత్స పొందుతుండగా ఆమెకు మెరుగైన వైద్యం అందేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.2.70 లక్షల చెక్కును గురువారం నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ స్వయంగా ఆమె ఇంటికి వెళ్ళి చెక్కును అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు సి.యం.రిలీఫ్ పంఢ్ పేద వారికి ఓ వరమని ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహాయంతో చికిత్సలు చేయించుకొని బాగుండాలని ఆయన తెలిపారు. లబ్ధిదారురాలు బటికి రాలేని పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే తానే వచ్చి చెక్కును అందజేసి మానవత్వం చాటుకున్నారని పలువురు అభినంధించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు దేశెట్టి శ్రీనువాసులు, రిటైర్డ్ ఎస్సై జాన్, ముజీబ్, శ్రీనువాసులునాయుడు, హాబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పత్తికొండ,డిసెంబరు 15,ప్రభాతవార్త :** మండల నిధుల కింద పట్టణంలోని స్థానిక పాతపేట 16వ వార్డు ఆంజనేయ నగర్ నందు మరియు 11వ వార్డు యశోద గార్డెన్ నందు వేసిన సిసిరోడ్లను గురువారం నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలు,పట్టణం నందు మండల నిధులు రూ.20లక్షలతో కింద సిసిరోడ్లు వేయడం జరిగిందన్నారు. స్కూళ్లకు సంబంధించి మరమత్తులు పనులు చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న సిసిరోడ్లను త్వరలోనే మండల నిధులు మంజూరైన వెంటనే వేయిస్తామన్నారు. పట్టణంలో ఏ వీధిలోనైనా మట్టిరోడ్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్యను పరిష్కరించి సిసిరోడ్లను వేయిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాసు,మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,సహకార సొసైటీ డైరెక్టర్ పల్లె ప్రతాప్‌రెడ్డి,లలిత హోటల్ రామచంద్ర,గ్రామ పంచాయతీ సర్పంచ్ కొమ్ముదీపిక,జిల్లా కార్యదర్శి కారం నాగరాజు,మండల అభివృద్ధి అధికారి పార్థసారధి,పంచాయతీ రాజ్ డిఈ శేషయ్య,ఏఈ అబ్బా వెంకటేశ్వర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాల్పులు జరిపిన తెగించి దొంగలను అదుపులోకి తీసుకున్న సిఐ

**కర్నూలు క్రైమ్,డిసెంబర్,15,ప్రభాతవార్త ః-**కర్నూలు నగరంలో హైవేలో వెళుతూ దారిలో ఉన్న ఎటిఎంలో దొంగతనం చేసే ప్రయత్నం చేస్తున్న హర్యానా ఇద్దరు దొంగలను అదుపులోకి తిసుకున్నట్లు విశ్వసనియ సమాచారం.గత రాత్రి ఒంటిగంట సమయంలో కంటైనర్‌లో వచ్చిన ఆరు మంది హర్యానా దొంగలు బాలజి నగర్‌లో ఉన్న ఎస్‌బిఐ ఏటిఎంలో ఎటిఎం బాక్స్‌ను గ్యాస్ కట్టర్ల ద్వారా ఒంటిగంట సమయంలో చోరికి ప్రయత్నించారని సమాచారం.గస్తి తిరుగుతున్న సంబంధిత సిఐ బృందాన్ని చూసి హర్యానా దొంగలు పరార్ అయ్యరు.పోలీసులు వారిని వెంబడించగా దొంగలు పోలీసులపై తుపాకితో రెండు రౌండ్లు కాల్పులు జరిపినట్లు విశ్వసనియ సమాచారం.ఎట్టకేలకు తెగించిన సిఐ పోలీసుల బృందం హర్యానా దొంగలైన ముస్తఫా తహిర్‌లను అదుపులోకి తీసుకున్నట్లు మిగిలిన నాలుగురు హర్యానా దొంగల కోసం పోలీసులు గాలిస్తున్నాట్లు విశ్వసనియ సమాచారం.

## 5వ వార్డులో 'ఇదేమి కర్మ రాష్ట్రానికి' కార్యక్రమం



ప్రజలతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**ఆదోనిలీగల్, డిశంబర్15, ప్రభాతవార్త ;** పట్టణంలోని 5వ వార్డులోని విజయనగర్ కాలనీలో గురువారం 'ఇదేమి కర్మ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని వార్డు ఇన్‌చార్జి అమ్‌ప్రకాష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని విస్మరించిందని ప్రజలకు తెలియజేశారు. టీడీపీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి వైసీపీ నాయకులు బెంబేలెత్తి పోతున్నారన్నారు. ధరలు పెరిగిపోయాయని, నాసిరకం మందుతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. ఇసుక బంగారమయ్యిందని, కొనలేని పరిస్థితుల్లో సామాన్య ప్రజలు ఉండిపోయారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదు, కరెంట్ చార్జీలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం వేసిన రోడ్లు, లైట్లు తప్పా ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. నిరుద్యోగం పెరిగిపోయిందని, మహిళలకు భద్రత, కరెంట్ చార్జీల పెంపుతో ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. 2024 ఎన్నికల్లో సీఎంగా చంద్రబాబునాయుడిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగరాజు, రవి, ఖాసీం, అయ్యప్ప, రంగనాథ్, శ్రీకాంత్, గోపి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల తనిఖీ

**గడివేముల, డిశంబర్15, ప్రభాతవార్త ;** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీఓ విజయసింహారెడ్డి,, తహసీల్దార్ శ్రీనివాసులు, ఈఓపీఆర్‌డీ కాలిక్‌బాషా వైకేపీ ఏపీఎంలు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను గురువారం తనిఖీ చేవారు. పాఠశాలలకు సరఫరా అయిన పౌష్టికాహారం, గుడ్ల నాణ్యత, పరిమాణం తదితర వాటిని పరిశీలించారు. గడివేముల-06, బూజనూరు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించినట్లు చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామన్నారు.



గుడ్లను పరిశీలిస్తున్న అధికారులు